చిన్నకథ

సంధ్యవేళ సుందరయ్య లోపలి యింట్లోకి వచ్చి "అమ్మా!" అని కేకవేశాడు.

పిల్లలిద్దరికీ పీటల్ పీట్టలు తొడుగుతున్న సుందరయ్య తల్లి శాంతమ్మ ఆ కేక విని తలెత్తి చూసింది. సుందరయ్య మొహంలో ఆనందపు రేఖలు తొణికాడుతున్నయ్. ఆమె కాశ్చర్యం కల్గింది. అందుకు కారణం లేకపోలేదు.

సుందరయ్యకు పనిపోయిన భార్యమీద అమితమైన అనురాగం. ఆమె ఎంత చెప్తే అంత! ఇంట్లో పనులన్నీ ఆమె చూడాల్సిందే!! అలాంటి భార్య పనిపోయింది. సుందరయ్య హృదయం పండిపోయింది. వైరాగ్యం నరనరాన జీర్ణించుకుపోయింది.

ఏది శాశ్వతం? ఇవ్వాళ భార్య పోయింది. రేపు తను పోవచ్చు. ఈ జీవితాలు క్షణభంగురాలు. ఈ శరీరాలు బుద్బుదప్రాయాలు—రెండో పెళ్ళి చేసుకోమని వరలో లిచ్చేనాళ్ళకి ఇవే మాటలు సుందరయ్య సమాధానంగా చెప్పేవాడు.

పిల్లల్ని పలకరించడు పిల్లల్ని సాకలేక తల్లి శాంతమ్మ పడే కష్టం గురించి ఆలోచించడు. స్నేహితుల్ని చూసి చిరునవ్వు నవ్వడు. బంధువులతో వినమ్రుగా మాట్లాడడు.

శాశ్వత వియోగ భారంతో క్రుంగిపోతున్నాడు. కేవలం భార్య సంచితాన్ని, ప్రేమని తల్చుకుని బాధపడుతూ ఉంటున్నాడు—ఈ రెండేళ్ళనుండి.

అలాంటి సుందరయ్య ఈ రోజు "అమ్మా" అని కేకవేస్తూ ఇంట్లోకి రావటం, ఆయన మొహంలోని అస్వస్థితనం శాంతమ్మని ఆశ్చర్యపరుచుతున్నాయి.

ఏమిటీ వాయనా?" అన్నది సుందరయ్య మొహంలోకి చూస్తూ.

"పీ కష్టాలు గట్టెక్కే రోజు వచ్చిందమ్మా. ఐ కోడలు వస్తున్నది. ఎల్లుండే వివాహం....."

శాంతమ్మ తన చెవులు తనే నమ్మలేకపోయింది. తను కల కనటం లేదు కదా అనిపించింది. ఆమె నిరుత్తరురాలై అలా సుందరయ్య మొహంలోకి చూస్తూనే ఉంది. సుందరయ్యనుండి ఎవరో కేకవేశారు. అక్కడినుండి వెళ్ళిపోయాడు సుందరయ్య వివరం లేమీ చెప్పకుండానే.

శాంతమ్మ హృదయంలో ఎన్నో ప్రశ్న లుదయించాయి. ఈ వచ్చే కొత్త కోడలు ఎటువంటిది? అసలు ఎవ రీమె? ఏ వూ రీమెది?? ఇవేలేనా? తల్లిలేని పిల్లలకు తల్లి లేని లోటును తీరుస్తుందా?.....ఇలా ఇలా...

"మా బాబులే. మీ కష్టాలు, నా కష్టాలు తీరేరోజు వచ్చిందిలే. మీ అమ్మ వస్తున్నది."

ఎనిమిదేళ్ళ గోపాలం, అయిదేళ్ళ అనూరాధకు చెప్పింది.

గోపాలం మొహం క్షణంలో మారిపోయింది. కొత్త అమ్మ? తన అమ్మ స్థానాన్నాక్రమించే మొనా ఎలా ఉంటుంది? అమ్మలాగా నన్నగా, ప్రేమగా ఉంటుందా..... ఊహూ! కాదు..... కాదు, వట్టి రాక్షసి, వల్లగా ఉంటుంది రామువాళ్ళ అమ్మమ్మలాగ. సుందరమ్మంటే ఆ పసి హృదయానికి కసలు నచ్చదు. మొన్నో లోజున రాము మిఠాయి తింటూ తనకు పెట్టబోతే ఆమె కొట్టవచ్చింది కూడాను.

అనూరాధ అమ్మమ్మను. ఆమెకు అమ్మగా స్వీకరించటానికి ఒప్పుకోవటం లేదు.

అనూరాధ వాయనమ్మ ఒళ్ళో కిపోయి ఆమె చీర పట్టుకుని—"అమ్మ ఎప్పుడు వస్తుంది అమ్మా" అని ప్రశ్నించింది. అమ్మ చనిపోయేటికి ఆ అమ్మాయికి మూడేళ్ళు—'చనిపోవటం' అంటే ఏమిటో ఎరుగని వయస్సు. అమ్మ ఎక్కడికో పోయిందని ఆ పసి హృదయం అనుకుంటే! ఎప్పుడు వస్తుంది?—అని ఒకటే అరాటం. "అమ్మే.....వో పోయింది. వస్తుందమ్మా! అమ్మలా, బిస్కట్టులా ఎన్నో కొనుక్కుని వస్తుందిగా.....వీదీ.....వస్తున్నదేమో చూద్దాం రా"—ఇలా ఏవేవో మాయ మాటలతో ఆ ఊహ తెలియని హృదయాన్ని సముదాయించటం శాంతమ్మ కలవాటు. ఈవాడు అడగకుండానే బామ్మ "అమ్మ వస్తున్నది" అని చెప్పగానే అనూరాధ ఆనందానికి అంతులేకపోయింది.

సుందరయ్య మేడమీద ఆరుబయట పడక కుర్చీలో పడుకుని పొగాకు యీనలు తీసుకుంటూ ప్రకృతిని పరికిస్తున్నాడు.

మూర్యాస్తమయమయింది. అదృశ్యమైన అరుణ కాంతులకై విచారపడుతున్న హృదయాలను పరామర్శించటానికి సంధ్యాకాంత పశ్చిమ దిక్కున ప్రభవించింది. ఎక్కడినుండి వచ్చాయో ఏమిటో మరి కారు మేఘాలు దట్టంగా పొడకట్టినయ్. లోకం చీకటిలో మునిగిపోయింది. కొద్ది క్షణాల్లో విసురుగా గాలి వీచింది. మేఘాలు తేలిపోయినయ్. సంధ్యాకాంత లోకం కప్పుకున్న చీకటి ముసుగును తొలగించి సువర్ణ కాంతులలో అనంత విశ్వాన్ని ముంచెత్తుతున్నది.

సుందరయ్య మనస్సుకు యీ ప్రకృతికీ, తన జీవిత గతులకీ ఏదో పోలిక ఉన్నట్లుగా స్ఫురించింది.

ఈ రెండు రోజులు ఆ రెండేళ్ళకన్న భారంగా గడిచాయి.

సంధ్య కాపురానికి వచ్చింది.

[illegible] అక్కడక్కడ, వచ్చిన ఉంటే [illegible] కుంకుమ బొట్టు పెట్టుకుంది. పమిట చెంగును నిండుగా కప్పుకుంది. కళ్ళు నల్లగా లోతుగా ఉన్నయ్. కొనదేలిన గడ్డం క్రిందుగా పెసరగింజంత నల్లని పుట్టుమచ్చ—దేనూ డిచ్చిన వరం—సంధ్యను చూస్తుంటే శాంతమ్మకు చనిపోయిన కోడలు గుర్తుకు వచ్చింది.

"చూడమ్మా.....వీరిద్దరూ నీ పిల్లలు. ఎలా చూసుకుంటావో ఏమో? మరి యీ పసిది ఉంది చూశావా అమ్మా, అమ్మా"అని ఒకటే ఏడుపు.

శాంతమ్మ కంఠం రుద్ధమయింది. ఇక కుండేది కూడాను. ఈమెను చూస్తుంటే అమ్మ గుర్తుకు వస్తున్నది కాని అమ్మ కాదు యీమె. అనూరాధకంటే తెలియదుగాని తనకు తెల్పును. అమ్మ చనిపోయింది.

"ఇదిగో గోపీ దా, బిస్కట్లు పెట్టాను."

"బావ యింట్లో లేడా?

"లేరు....." అని అంటూనే ఉంది సుందరయ్య యింటికి వచ్చాడు.

"ఏరా ఎప్పుడు వచ్చావు?"

"ఇప్పుడే వస్తున్నాను బావా"

"ఏమే! రాధమ్మా! ఒక్కసారి వచ్చిపోతావు?" అని శాంతమ్మ లోపల్నించి కేకవేసింది.

శాంతమ్మ సంధ్యను "రాధమ్మా" అనే పిలుస్తుంది. చనిపోయిన కోడలు పేరే వస్తుంది ఆమె నోటికి—అలవాటు చొప్పున. ఎన్నోసార్లు తప్పు దిద్దుకోపోయింది. కాని ఆమె తరం కాలేదు.

"పోనీలెండి అత్తయ్యగారూ! ఏ పేరుపెట్టి పిలిస్తే ఏముంది లెండి అని సంధ్య కూడా అనటంతో ఆమె అలాగే పిలుస్తుంటుంది. ఇవ్వాళ కూడా అలాగే పిలిచింది. ఆ కేక విని సంధ్య లోపలికి పోయింది....భాస్కరం ఆశ్చర్యపోయాడు. అది గ్రహించిన సుందరయ్య

"అలా ఆశ్చర్యపోతావేం రా! ఆమె దీన్ని కూడా మీ అక్కయ్య పేరనే పిలుస్తుంటుందిలే .... ఎన్నాళ్ళు పిలవులు?"

"ఇరవై రోజులు. పండగ వెళ్ళేదాకా"

భాస్కరం మేడమీది తన గదిలోకి వెళ్ళాడు. గది శుభ్రంగా చిమ్మి ఉన్నది. టేబుల్‌మీద తెల్లని క్లాత్ ఆహ్వానిస్తునట్లుగా ఉన్నది. టేబుల్‌ముందు ఒక పడక కుర్చీ, కిటికీ దగ్గరగా ఒక పడక కుర్చీ వేసి ఉన్నాయి. తన వుస్తకాలన్నీ చక్కగా అల్మారాలో సర్దిఉన్నాయి. ఇదంతా సంధ్యపనే అని తెల్సుకోగల్గాడు భాస్కరం. అతనికి రాధక్కయ్య కళ్ళముందు మెదిలింది.

గోపీ విషయం సంధ్య కర్తవ్యం కాకుండా పోతున్నది. తనిచ్చిన లగేజీ, చొక్కా తొడుక్కోడు. వేరే యింకోటి తీసుకొని తొడుక్కుంటాడు. నీళ్ళు తను పోస్తే పనికి రాదు. చిన్న పిల్లవాడు కదా అని అన్నం కల్పబోతే విదిలించి కొట్టాడు. ప్రతి విషయంలో యిలాగే జరుగుతున్నది. ఈమధ్యనలు తన పొడంటేనే గిట్టడం లేదు. తన దగ్గరకు బొత్తిగా రావటమే లేదు. ఈవాడు తెల్సినవాడు కాబట్టి బిడియ పడుతున్నాడేమో, ననుకున్నది మొదట్లో. కాని చూడబోతే వేరే ఏదో కారణం ఉందని ఆమె మనసు కనిపిస్తున్నది.

అనూరాధకు భాస్కరం మాలిమి ఎక్కువ. భాస్కరం అందుకనే ప్రతిశని ఆదివారాలు వచ్చి అనూరాధను చూసిపోతూ ఉంటాడు. సోమవారం నాడు తిరిగి కాలేజీకి వెళ్ళేటప్పుడు కన్పడకుండా నయినా పోతాడు. లేదా బిస్కట్లూ, బొమ్మలూ కొనిపెట్టి "వళ్ళీ ఇప్పుడే వస్తానమ్మా" అని మాయచేసి పోతుంటాడు

ఇసరా సెలవులకి భాస్కరం యింటికి వచ్చినప్పటినుంచీ అనూరాధ భాస్కరాన్ని వదిలి ఉండటం లేదు. రాత్రిపూట పడుకోవటం కూడ భాస్కరం దగ్గరే. సంధ్య దగ్గర అసలు ఉండనే ఉండటం లేదు.

భాస్కరం మామయ్యతో బజారుకు పోవాలని పొద్దుటినుంచి అనూరాధ ఒకటే గోల. అందుకని సంధ్య అనూరాధకు అయిదింటికే నీళ్ళుపోసి గౌను తొడుగుతున్నది. భాస్కరం అక్కడే దగ్గరగా నిల్చుని చూస్తున్నాడు.

అంతలోకి "అమ్మాయ్! సంధ్యా" అన్న కేక వినిపించింది.

ఆ కంఠ స్వరం సంధ్య యిట్టే గుర్తుపట్టింది. ఆమె గుండెల్లో రాయి పడింది. ఈవెళ్ళి మళ్ళీ ఇక్కడికి వచ్చిందా?

"ఏం అమ్మాయ్? ఏం చేస్తున్నావ్?"

సుందరమ్మ లోపలికి వచ్చింది....ఈమెను బెజవాడలో అందరూ "పిన్నిగారు" అనే పిలుస్తారు.

భాస్కరం ఆమెను గుర్తు పట్టకల్గాడు. అతని మనోపథంలో వెనకటి విషయాలన్నీ ఒక్కసారి సాక్షాత్కరించినయ్.

సంధ్యకు ఆమె రాక ఏదో అశుభంగా తట్టింది.

"ఏం అబ్బాయ్! నువ్వూ ఇక్కడే ఉన్నావే. బాగున్నావా?" అని సుందరమ్మ భాస్కరాన్ని పల్కరించింది. ఆమె మాటలు గాని, ఆమె గాని ఏమీ మారినట్లు కన్పించలేదు—వాళ్ళద్దరికీ.

"ఆ! బాగానే ఉన్నాను"

భాస్కరం ముక్తసరిగా సమాధానించి అనూరాధను తీసుకుని బజారు కెళ్ళాడు.

"రండి! కూర్చోండి"

ఆమె ఎంత చెడ్డమనిషి అయినా యింటికి వచ్చిన అతిథి కాబట్టి గౌరవించక తప్పదు. అది మానవ ధర్మం—అనుకుని సంధ్య సుందరమ్మని ఆహ్వానించింది.

"ఎప్పుడు వచ్చారు?"

ఏదో ఒకటి మాట్లాడాలిగా మరి?"

"ఇవ్వాళ పొద్దునే నమ్మా వచ్చింది. మా అమ్మాయికి కవే నెలలు. రమ్మని కబురు చేస్తే వచ్చాను."

"అందరూ బాగున్నారా?"

"ఆ!"

తమ్ముడు రామాన్ని కూడా తనతోపాటే తీసుకు వద్దామనుకుంది సంధ్య. కాని ఆమె తండ్రి

"నే నింకా చనిపోలేదులే సంధ్యా! నే పోయిన రోజున వాడిని చూడాల్సిన బాధ్యత నీ కెటూ తప్పదు" అంటంతో వాడ్ని అక్కడే వదిలివచ్చింది. కాని ఆమెకు భయమే—పిన్ని వాడ్నెలా చూస్తున్నదో అని. రామం ఉత్తరాలలో రాస్తూనే ఉన్నాడు—"పిన్ని బాగానే చూస్తున్నది" అని. కాని అందులోని నిజా నిజాలు ఎంతవరకో తెల్సుకోవటం కష్టమయిన విషయమే. సరిగా చూడటం లేదని వ్రాస్తే తను బాధ పడ్తుందని వాడలా రాస్తున్నాడేమో ననే శంక సర్వదా బాధిస్తూనే ఉంటుంది.....అందుకనే రామం విషయం సుందరమ్మగా అడిగింది.

"రామం బాగా చదువుకుంటున్నాడా? నా కోసం దిగులు పడటం లేదు కదా?"

"ఆ! రోజూ బళ్ళోకి పోతూనే ఉన్నాడు."

అడగకుండా ఉండలేక అడిగింది కాని సుందరమ్మ సమాధానం తన కెటూ సంతృప్తికరంగా ఉండదని సంధ్యకు ప్రత్యేకించి ముందే తెల్సును.

"భాస్కరం ఇక్కడే ఉంటున్నాడే?"

అతని విషయం ఎంతు కీమెకు? ఆ పాడు బుద్ధి యింకా పోయింది కాదు.

"ఆ! ఇక్కడే ఉంటున్నాడు. సెలవులయిపోయేదాకా ఇక్కడే ఉంటాడు. మీ కేం కష్టం?"

ఉద్రేకంతో సంధ్య మొహం జేగురించింది. అవేశానికి కంఠం వణికింది.

".....మీ సొమ్మేమీ తింటం లేదుగా వాళ్ళ బావగా రింట్లో ఉంటే మీకు పోయిందేముంది? అదీ గాక అతను యిక్కడ కాక యింకెక్కడ ఉంటాడు?....."

సుందరమ్మ అహం దెబ్బతింది.

"అవుల్లే! ఇక్కడ ఉండక ఇంకెక్కడ ఉంటాడు. అమ్మగా రెక్కడ ఉంటే అయ్యగారూ అక్కడ ఉండాల్సిందేగా! తెలియక [illegible] తల్లి! సెలవు అయిపోయేదాకా కాకపోతే ఉండనీ. ఎవరు కాదంటారు? నా సొమ్మేనూరు గవర్నర్, [illegible] అ వారికి స్వాగత మిం[illegible]

నీ యిల్లూ, నీ సొమ్మూ.....ఎన్ని లోజులయినా ఉంచుకో నిన్ను కాదనే దెవరు?"

సుందరమ్మ నిశిత వ్యంగ్యయొక్క తీవ్రాఘాతంతో మకుమారమైన సంధ్య హృదయం దెబ్బతిన్న త్రాచులా బుస్సుమంది. పట్టలేని కోపంతో మనిషి నిలువెల్లా కంపించిపోయింది. కండ్లు కెంపులు కురిసినయ్. భ్రూలత విలయతాండవం చేసింది.

సుందరమ్మ వంక చూసింది. దేవుడీ రాక్షసి నెందుకు యీ లోకం పంపాడు? ఆ కళ్ళలో క్రౌర్యం, కౌటిల్యం, కాఠిన్యం కొట్టవచ్చినట్లున్నయ్.

అమాంతం ఆమెమీద పడి ఆ రెండు కళ్ళు రక్కితే.....నెత్తురు చిందేటట్లు "చూడలేని" కళ్ళు చూడలేకుండానే పోతయ్.....

తన రెండు చేతులా ఆ గొంతు పిసికితే.....

కాని....

అందుకు బదులుగా ఆమె అక్కడనే కుప్పకూలిపోయింది—చైతన్య రహితంగా. తన అసహాయతకూ, అసమర్థతకూ భోరున ఏడ్వా లనిపించింది. కాని తను అందుకూ బలహీనురాలు....

"వస్తా" అంటూ అక్కడినుండి లేచి వెళ్ళిపోయే సుందరమ్మ వంక అసహాయంగా, అసహ్యంగా చూసి నిట్టూర్చింది.

తిరిగి కష్టాలు మునుపటికు వస్తున్నట్లుగా తోచింది సంధ్యకు. ఈమె కూతురు పురిటికి వచ్చిందట. ఎంకి పెళ్ళి మళ్ళీ వాపు కన్నట్లు ఉంది. ఎన్ని రోజు లుంటుందో ఏమిటో! ఏమేమి కలతలు కల్గిస్తుందో ఆ భగవంతుడికే తెలియాలి. పోయిన జన్మం పొరుగూరు పోయినా తప్పదంటారు—ఇదే కాబోలు.

"ఏమే! రాధమ్మా! చీకట్లోనే కూర్చున్నావ్?"

శాంతమ్మగారి పల్కరింపుతో సంధ్య త్రుళ్ళి పడింది. చీకటి రాజ్య మేలుతున్నది.

సంధ్య పమిట చెంగుతో కళ్ళు తుడుచుకొని లేచి లైటు వేసింది.

"ఏమ్మా! అలా ఉన్నావ్? ఒంట్లో బాగా లేదా??"

ఎండాకాలపు సూర్యుని వేడిమికి ఎంతలో వాడిపోతుండి అప్పుడే వికసించిన మల్లెపువ్వు. సుందరమ్మ వది నివిసాలి సంభాషణ సంధ్య మొహంలోని కళవంతా హరింపజేసింది కాబోలు!!

"ఒంట్లో బాగా లేకేం? బాగానే ఉందత్తయ్యగారూ?"

శాంతమ్మ కా సమాధానం సంతృప్తికరంగా లేదు.

"అబ్బా యేమన్నా అన్నాడా?"

ఆయన తన నేమన్నా అనటమా? పువ్వుల్లో పెట్టి పూజిస్తున్నారు. దేవుడు డింతవరకు దయగానే ఉన్నాడు.

"లేదండి. కంట్లో ఏదో సంకపడింది. కళ్ళు నులిమాను. అంతే"

సంధ్య అసత్యం చెప్తున్నదని శాంతమ్మ గ్రహించింది. కాని ఇంకా గుచ్చి గుచ్చి అడిగి ఆమెను బాధపెట్టటం యిష్టం లేకపోయింది.

పొద్దోనాటి సాయంత్రం సంధ్య అనూరాధకు నీళ్ళు పోస్తున్నది. సుందరయ్య వరండాలో కూర్చుని చుట్ట కాల్చుకుంటున్నాడు. భాస్కరం మేడమీద గదిలో ఉన్నాడు. శాంతమ్మ వంట పనిలో మునిగిపోయి ఉన్నది. సుందరమ్మ ఆవేశ పెత్తనానికి వచ్చింది. తిరిగేళ్ళాలు, బాగే నోరు....

"ఏమండీ! అన్నయ్యగారూ! కుశలేనా వున్నారా?"

సుందరయ్యకి అర్థం కాలేదు యీ పెళ్ళాలు ఎవరో. ఏ విధంగా గుర్తుపట్టా అని తుట్టనోట్లోంచి తీసి ఆలోచిస్తున్నాడు.

"నన్ను మీ రెరుగరు లెండి. మాది బెజవాడ. మా ఆడిదను బాగా ఎరుగుదును. వాళ్ళింటి పక్కనే మా యిల్లు.

అప్పటికి ఆయనకి కొంచెం అర్థమయింది.

"ఇప్పుడే వస్తున్నారా?"

"లేదండి. వాళ్ళు రోజులయింది వచ్చి. ఇదిగేం మీ పక్క మేడలో ఉండటం లేదు—జానకి, అది మా అమ్మాయే లెండి."

(మిగతా 4 వ పేజీలో)

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం సందర్భంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హైదరాబాద్‌లో గత 18 వ తేదీన ఏర్పాటు చేసిన సభలో ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఉపన్యసించారు

సాయంసంధ్య

శ్రీ కొండముది హనుమంతరావు

తెలియని హృదయాన్ని సముదాయించటం శాంతమ్మ కలవాటు. ఈవాడు అడగకుండానే బామ్మ "అమ్మ వస్తున్నది" అని చెప్పగానే అనూరాధ ఆనందానికి అంతులేకపోయింది.

సుందరయ్య మేడమీద ఆరుబయట పడక కుర్చీలో పడుకుని పొగాకు యీనలు తీసుకుంటూ ప్రకృతిని పరికిస్తున్నాడు.

సూర్యాస్తమయమయింది. అదృశ్యమైన అరుణ కాంతులకై విచారపడుతున్న హృదయాలను పరామర్శించటానికి సంధ్యాకాంత పశ్చిమ దిక్కున ప్రభవించింది. ఎక్కడినుండి వచ్చాయో ఏమిటో మరి కారు మేఘాలు దట్టంగా పొడకట్టినయ్. లోకం చీకటిలో మునిగిపోయింది. కొద్ది క్షణాల్లో విసురుగా గాలి వీచింది. మేఘాలు తేలిపోయినయ్. సంధ్యాకాంత లోకం కప్పుకున్న చీకటి ముసుగును తొలగించి సువర్ణ కాంతులలో అనంత విశ్వాన్ని ముంచెత్తుతున్నది.

సుందరయ్య మనస్సుకు యీ ప్రకృతికీ, తన జీవిత గతులకీ ఏదో పోలిక ఉన్నట్లుగా స్ఫురించింది.

ఈ రెండు రోజులు ఆ రెండేళ్ళకన్న భారంగా గడిచాయి.

సంధ్య కాపురానికి వచ్చింది.

[illegible] అక్కడక్కడ, వచ్చిన ఉంటే [illegible] కుంకుమ బొట్టు పెట్టుకుంది. పమిట చెంగును నిండుగా కప్పుకుంది. కళ్ళు నల్లగా లోతుగా ఉన్నయ్. కొనదేలిన గడ్డం క్రిందుగా పెసరగింజంత నల్లని పుట్టుమచ్చ—దేనూ డిచ్చిన వరం—సంధ్యను చూస్తుంటే శాంతమ్మకు చనిపోయిన కోడలు గుర్తుకు వచ్చింది.

"చూడమ్మా.....వీరిద్దరూ నీ పిల్లలు. ఎలా చూసుకుంటావో ఏమో? మరి యీ పసిది ఉంది చూశావా అమ్మా, అమ్మా"అని ఒకటే ఏడుపు.

శాంతమ్మ కంఠం రుద్ధమయింది. ఇక కుండేది కూడాను. ఈమెను చూస్తుంటే అమ్మ గుర్తుకు వస్తున్నది కాని అమ్మ కాదు యీమె. అనూరాధకంటే తెలియదుగాని తనకు తెల్పును. అమ్మ చనిపోయింది.

"ఇదిగో గోపీ దా, బిస్కట్లు పెట్టాను."

"బావ యింట్లో లేడా?

"లేరు....." అని అంటూనే ఉంది సుందరయ్య యింటికి వచ్చాడు.

"ఏరా ఎప్పుడు వచ్చావు?"

"ఇప్పుడే వస్తున్నాను బావా"

"ఏమే! రాధమ్మా! ఒక్కసారి వచ్చిపోతావు?" అని శాంతమ్మ లోపల్నించి కేకవేసింది.

శాంతమ్మ సంధ్యను "రాధమ్మా" అనే పిలుస్తుంది. చనిపోయిన కోడలు పేరే వస్తుంది ఆమె నోటికి—అలవాటు చొప్పున. ఎన్నోసార్లు తప్పు దిద్దుకోపోయింది. కాని ఆమె తరం కాలేదు.

"పోనీలెండి అత్తయ్యగారూ! ఏ పేరుపెట్టి పిలిస్తే ఏముంది లెండి అని సంధ్య కూడా అనటంతో ఆమె అలాగే పిలుస్తుంటుంది. ఇవ్వాళ కూడా అలాగే పిలిచింది. ఆ కేక విని సంధ్య లోపలికి పోయింది....భాస్కరం ఆశ్చర్యపోయాడు.

అది గ్రహించిన సుందరయ్య

"అలా ఆశ్చర్యపోతావేం రా! ఆమె దీన్ని కూడా మీ అక్కయ్య పేరనే పిలుస్తుంటుందిలే .... ఎన్నాళ్ళు పిలవులు?"

"ఇరవై రోజులు. పండగ వెళ్ళేదాకా"

భాస్కరం మేడమీది తన గదిలోకి వెళ్ళాడు. గది శుభ్రంగా చిమ్మి ఉన్నది. టేబుల్‌మీద తెల్లని క్లాత్ ఆహ్వానిస్తునట్లుగా ఉన్నది. టేబుల్‌ముందు ఒక పడక కుర్చీ, కిటికీ దగ్గరగా ఒక పడక కుర్చీ వేసి ఉన్నాయి. తన వుస్తకాలన్నీ చక్కగా అల్మారాలో సర్దిఉన్నాయి. ఇదంతా సంధ్యపనే అని తెల్సుకోగల్గాడు భాస్కరం. అతనికి రాధక్కయ్య కళ్ళముందు మెదిలింది.

గోపీ విషయం సంధ్య కర్తవ్యం కాకుండా పోతున్నది. తనిచ్చిన లగేజీ, చొక్కా తొడుక్కోడు. వేరే యింకోటి తీసుకొని తొడుక్కుంటాడు. నీళ్ళు తను పోస్తే పనికి రాదు. చిన్న పిల్లవాడు కదా అని అన్నం కల్పబోతే విదిలించి కొట్టాడు. ప్రతి విషయంలో యిలాగే జరుగుతున్నది. ఈమధ్యనలు తన పొడంటేనే గిట్టడం లేదు. తన దగ్గరకు బొత్తిగా రావటమే లేదు. ఈవాడు తెల్సినవాడు కాబట్టి బిడియ పడుతున్నాడేమో, ననుకున్నది మొదట్లో. కాని చూడబోతే వేరే ఏదో కారణం ఉందని ఆమె మనసు కనిపిస్తున్నది.

అనూరాధకు భాస్కరం మాలిమి ఎక్కువ. భాస్కరం అందుకనే ప్రతిశని ఆదివారాలు వచ్చి అనూరాధను చూసిపోతూ ఉంటాడు. సోమవారం నాడు తిరిగి కాలేజీకి వెళ్ళేటప్పుడు కన్పడకుండా నయినా పోతాడు. లేదా బిస్కట్లూ, బొమ్మలూ కొనిపెట్టి "వళ్ళీ ఇప్పుడే వస్తానమ్మా" అని మాయచేసి పోతుంటాడు

ఇసరా సెలవులకి భాస్కరం యింటికి వచ్చినప్పటినుంచీ అనూరాధ భాస్కరాన్ని వదిలి ఉండటం లేదు. రాత్రిపూట పడుకోవటం కూడ భాస్కరం దగ్గరే. సంధ్య దగ్గర అసలు ఉండనే ఉండటం లేదు.

భాస్కరం మామయ్యతో బజారుకు పోవాలని పొద్దుటినుంచి అనూరాధ ఒకటే గోల. అందుకని సంధ్య అనూరాధకు అయిదింటికే నీళ్ళుపోసి గౌను తొడుగుతున్నది. భాస్కరం అక్కడే దగ్గరగా నిల్చుని చూస్తున్నాడు.

అంతలోకి "అమ్మాయ్! సంధ్యా" అన్న కేక వినిపించింది.

ఆ కంఠ స్వరం సంధ్య యిట్టే గుర్తుపట్టింది. ఆమె గుండెల్లో రాయి పడింది. ఈవెళ్ళి మళ్ళీ ఇక్కడికి వచ్చిందా?

"ఏం అమ్మాయ్? ఏం చేస్తున్నావ్?"

సుందరమ్మ లోపలికి వచ్చింది....ఈమెను బెజవాడలో అందరూ "పిన్నిగారు" అనే పిలుస్తారు.

భాస్కరం ఆమెను గుర్తు పట్టకల్గాడు. అతని మనోపథంలో వెనకటి విషయాలన్నీ ఒక్కసారి సాక్షాత్కరించినయ్.

సంధ్యకు ఆమె రాక ఏదో అశుభంగా తట్టింది.

"ఏం అబ్బాయ్! నువ్వూ ఇక్కడే ఉన్నావే. బాగున్నావా?" అని సుందరమ్మ భాస్కరాన్ని పల్కరించింది. ఆమె మాటలు గాని, ఆమె గాని ఏమీ మారినట్లు కన్పించలేదు—వాళ్ళద్దరికీ.

"ఆ! బాగానే ఉన్నాను"

భాస్కరం ముక్తసరిగా సమాధానించి అనూరాధను తీసుకుని బజారు కెళ్ళాడు.

"రండి! కూర్చోండి"

ఆమె ఎంత చెడ్డమనిషి అయినా యింటికి వచ్చిన అతిథి కాబట్టి గౌరవించక తప్పదు. అది మానవ ధర్మం—అనుకుని సంధ్య సుందరమ్మని ఆహ్వానించింది.

"ఎప్పుడు వచ్చారు?"

ఏదో ఒకటి మాట్లాడాలిగా మరి?"

"ఇవ్వాళ పొద్దునే నమ్మా వచ్చింది. మా అమ్మాయికి కవే నెలలు. రమ్మని కబురు చేస్తే వచ్చాను."

"అందరూ బాగున్నారా?"

"ఆ!"

తమ్ముడు రామాన్ని కూడా తనతోపాటే తీసుకు వద్దామనుకుంది సంధ్య. కాని ఆమె తండ్రి

"నే నింకా చనిపోలేదులే సంధ్యా! నే పోయిన రోజున వాడిని చూడాల్సిన బాధ్యత నీ కెటూ తప్పదు" అంటంతో వాడ్ని అక్కడే వదిలివచ్చింది. కాని ఆమెకు భయమే—పిన్ని వాడ్నెలా చూస్తున్నదో అని. రామం ఉత్తరాలలో రాస్తూనే ఉన్నాడు—"పిన్ని బాగానే చూస్తున్నది" అని. కాని అందులోని నిజా నిజాలు ఎంతవరకో తెల్సుకోవటం కష్టమయిన విషయమే. సరిగా చూడటం లేదని వ్రాస్తే తను బాధ పడ్తుందని వాడలా రాస్తున్నాడేమో ననే శంక సర్వదా బాధిస్తూనే ఉంటుంది.....అందుకనే రామం విషయం సుందరమ్మగా అడిగింది.

"రామం బాగా చదువుకుంటున్నాడా? నా కోసం దిగులు పడటం లేదు కదా?"

"ఆ! రోజూ బళ్ళోకి పోతూనే ఉన్నాడు."

అడగకుండా ఉండలేక అడిగింది కాని సుందరమ్మ సమాధానం తన కెటూ సంతృప్తికరంగా ఉండదని సంధ్యకు ప్రత్యేకించి ముందే తెల్సును.

"భాస్కరం ఇక్కడే ఉంటున్నాడే?"

అతని విషయం ఎంతు కీమెకు? ఆ పాడు బుద్ధి యింకా పోయింది కాదు.

"ఆ! ఇక్కడే ఉంటున్నాడు. సెలవులయిపోయేదాకా ఇక్కడే ఉంటాడు. మీ కేం కష్టం?"

ఉద్రేకంతో సంధ్య మొహం జేగురించింది. అవేశానికి కంఠం వణికింది.

".....మీ సొమ్మేమీ తింటం లేదుగా వాళ్ళ బావగా రింట్లో ఉంటే మీకు పోయిందేముంది? అదీ గాక అతను యిక్కడ కాక యింకెక్కడ ఉంటాడు?....."

సుందరమ్మ అహం దెబ్బతింది.

"అవుల్లే! ఇక్కడ ఉండక ఇంకెక్కడ ఉంటాడు. అమ్మగా రెక్కడ ఉంటే అయ్యగారూ అక్కడ ఉండాల్సిందేగా! తెలియక [illegible] తల్లి! సెలవు అయిపోయేదాకా కాకపోతే ఉండనీ. ఎవరు కాదంటారు? నా సొమ్మేనూరు గవర్నర్, [illegible] అ వారికి స్వాగత మిం[illegible]

గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి . కలకత్తా . మదరాసు . న్యూఢిల్లీ

గుణములో సాటిలేనివి:
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్
సిద్ధ మకరధ్వజ
నరములు బలపడడానికీ, మెదడు శక్తి పెంపొందడానికీ, ప్రాచ్యదేశమంతటా వేలాది స్త్రీ పురుషులు వాడే ఔషధరాజమిదే. విచారం, ఎక్కువ పని, నరముల బలహీనత, వృద్ధాప్య బలహీనత, అకాలంలో కృంగిపోవడం, యింకా అనేక యితర రుగ్మతలకు యీ సిద్ధమకరధ్వజ వజ్రాయుధంవలె పనిచేయును. కొద్ది రోజులలోనే మీకు జవసత్వములనిచ్చి ఆరోగ్యమును గూర్చును.
వసంతకుసుమాకర రస
అతిమూత్ర వ్యాధులను కుదుర్చుటకు ఇది పెట్టిన పేరు. మూత్ర సంబంధమైన సమస్త సంకటములను ఇది పోగొట్టును. మధ్య వయస్సువారు, వృద్ధులు దీనిని వాడితే బాల ప్రయోజనం పొందగలరు.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి చ్యవనప్రాశ, ఘృతములు, తైలములు, లేహ్యములు, చూర్ణములు వగైరా ఉత్తమమైనవి.
ఉచిత సలహాకు, మందులకు రాయవలసిన మాకు వ్రాయండి:
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కో ప్రైవేట్ లిమిటెడ్
18/1, 19, లోయర్ చిత్పూర్ రోడ్డు, కలకత్తా-1.

మీకు ఆదాగూర్చే బ్లేడు
ధనము
PANAMA RAZOR BLADE
కాలము
PANAMA RAZOR BLADE
శ్రమ
PANAMA RAZOR BLADE
దినితో ప్రతిరోజు హాయిగా క్షౌరం చేసుకొనండి
పనామా
ఇండియాలో శ్రేష్ఠమైనది. మిక్కిలి ప

గ్రహస్థితి:

గ్రహస్థితి ఈ మేషంలో కేతువు; సింహంలో బుధుడు; కన్యలో సూర్య, కుజ, గురువులు; తులలో శుక్ర, రాహువులు; వృశ్చికంలో శని; చంద్రుడు సింహ, కన్య, తులా, వృశ్చికాలలో.

* * * *

బంగారు ధర 24 వ తేదీనుంచి 27 వ తేదీ వరకు కొద్దిపాటి తేజీలో ఉంటుంది.

వేరుశనగనప్పు, నూనెధరలు 23, 25 తేదీలలో తేజీగావుండి, 26, 27 తేదీలలో మందం అవుతుంది.

మేషం: [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం డబ్బు చిక్కు కనబడుతుంది. ఈఋణబ్బంది గత వారంకన్నా, ఈవారం మరింత చిక్కువయ్యేసూచనలున్నవి. ఈ వారం ఆరోగ్యంలో కూడా చిన్న ఉపద్రవాలు ఏర్పడవచ్చు. కోర్టు కచేరీ వ్యవహారాలలో కొత్తగా కొన్ని చిక్కులు తలయెత్తుతవి. అయితే, అధికారుల అనుకూల చిత్తతవల్ల అన్ని ఉపద్రవాలు వారం ఆఖరయ్యే లోపుగానే తొలగిపోతవి. ఈ వారం స్థిరాస్తిని కొనటం, మార్చటం, దానిని మరొక రీతిగా వృద్ధి చెయ్యటం—ఈ మొదలయిన ప్రయత్నాలకు కొంత అనుకూల పరిస్థితులు ఏర్పడుతవి. పుత్రులతో పురోభివృద్ధి కనబడుతుంది. 25, 26 తేదీలలో ప్రయాణాలు, దుబారాగా డబ్బు ఖర్చులు.

వృషభం: [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

అతి శుభ భోగాలకు తాపత్రయ పడటంవల్ల ఈ వారం అనారోగ్యం—కొంత తీవ్రంగానే చేసే సూచన లున్నవి. ఈ విషయంలో మీరు ఎంత జాగ్రత్తగా వుంటే అంత మంచిది. మీరు తలపెట్టిన ముఖ్యమైన దూరప్రయాణాలు నెరవేరేటందుకు వీలు ఏర్పడుతుంది. విలువగల స్థిరాస్తి, వస్త్రువులు కొనగలుగుతారు. పాటి సంఘంలో గౌరవం, ప్రాముఖ్యం పొందుతారు. పిల్లల శుభ క్షేమ కార్యకలాపాల ప్రయత్నాలు ఒక నిర్ణయానికి రాగల సూచనలు కనబడుతవి. వ్యవహార అనుకూలత, దానివల్ల విలువగల ధనప్రాప్తి ఉంటవి. వృద్ధి ప్రయత్నాలు, బుద్ధిబల సాధనకార్యాలు ఈ వారం ప్రారంభిస్తే విజయం కలుగుతుంది. 27, 28 తేదీలలో అప్పులనుగురించి చింత; త్రిప్పటు; వికల్పబుద్ధి.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

శ్లేష్మ ప్రాబల్యంతో కూడిన అనారోగ్యం చేయుచున్నది. ఈ విషయంలో మీరు జాగ్రత్తగా వుంటే ఈ వారం అనేక విధాల అనుకూలంగా ఉంటుంది. దూరమందున్న అధికారుల వద్దనుంచి ఆప్పులవద్దనుంచి విజయం, లాభం కనబడే సూచనలున్నవి. చదువు, ప్రజ్ఞ—వీటివల్ల ఈ వారం సంఘంలో స్థితిమతైన స్థితి స్థాపించుకొన గలుగుతారు. మనస్సుకు శాంతి, భవిష్యత్తు మీద విశ్వాస పూర్ణమైన ఆశ ఏర్పడుతవి. పిల్లల విషయంలో కొన్ని రోజులనుంచి మీ మనస్సును వేధిస్తూన్న చిక్కు సమస్యలు తీరిపోతవి. వ్యాపార వృత్తులలో గౌరవం, ధనం పెరుగుతవి. ఇందుకు మిత్రులు సహాయం చేస్తారు. 25, 26 తేదీలలో ధన లాభం, శుభ సంతోషాలు.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

పదిమందికి మంచివాడని అనిపించుకోడానికి చేసే శ్రమ వ్యతిరేకంగా పరిణమించేటట్లు కనబడుతుంది. ఈ సంబంధంలో మీరు పడే శ్రమ, చేసే ఖర్చు చివరకునిరర్థకం అనిమీకేతోస్తుంది. ఈ వారం బంధు మిత్రుల మనస్తృప్తికోసం విశేషంగా ధనం వ్యయం చేస్తారు. శుభ, సంతోష కార్యాల బాధ్యతలు పైనమేసుకొని, వాటిని విజయవంతంగా ఒక దరికి చేర్చ గలుగుతారు. ఇళ్లు మొదలయిన స్థిరాస్తి, వ్యాపార రీత్యా లాభించగల యంత్రశాలలు మొదలయిన వాటి మీద డబ్బు ఖర్చు చెయ్యటం జరుగుతుంది. ఈ ప్రయత్నాలు శీఘ్రంగానే, లాభం, సంతృప్తి యిస్తవి. ఉద్యోగంలో మంచి మార్పులు రాగల సూచనలు తెలుస్తవి. 23, 24 తేదీలలో ప్రయాణాలు; వ్యవహార అనుకూలత; పుణ్యకార్యాలు.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

కొంత అసాధ్యమైన కాల మిది. బంధువుల వంటి వారి విషయంలో, కుటుంబంలోని వ్యక్తుల విషయంలో మీరు ఎంత మంచిగా ఉంటడడానికి ప్రయత్నించినా ఈ ప్రయత్నం అంతా నిరర్థకంగా పరిణమించేటట్టు కనబడుతుంది. నిందలు తిరస్కార ప్రతిఫలంగారావచ్చు. ఈ వారం మీ యింటికి సాధు సజ్జనులు రావటం, వారివల్ల మీ మనస్సును ఉడికిస్తున్న తాపత్రయాలు ఉపశమించడానికి దారి కనబడుతుంది. ఈ వారం డబ్బు రాబడి సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబంలో బంధుమిత్రుల రాకపోకల తాకిడితో విశేషంగా డబ్బు ఖర్చు అవుతుంది. స్థిరాస్తి సంబంధంలో కొన్ని చికాకులు రేగుతవికాని, అవి ఉపద్రవాలు చేయకుండానే చల్లారిపోతవి. 22, 23 తేదీలలో అనారోగ్యం; డబ్బు రాబడి; వ్యవహార విజయం.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

తినటానికి, కట్టటానికి కొరత ఉండకపోయినా, ఇంట్లో సంతోషకార్యాలు, పుణ్యకార్యాలు జరుగుతూ, అప్పులు, బంధువులువస్తూ పోతూ వున్నా కొన్ని విధాలయిన అశాంతి మిమ్మల్ను అంటిపెట్టుకొని ఉండనే ఉంటుంది. కొందరు మీ గౌరవ మర్యాదలకు లోటు లేనటానికి ప్రయత్నించవచ్చు. ఈ విషయంలో మీరు జంకులేకుండా మీ మాటమీద విశ్వాసంఉంచుకొని న్యాయంకోసం శ్రమపడండి, విజయం పొందగలుగుతారు. పిల్లల శుభ క్షేమాభివృద్ధి ప్రయత్నాలు నిరాటంకంగా నెరవేరుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో 24, 25, 26 తేదీలలో మంచి మార్పులు వస్తవి. 27, 28 తేదీలలో కొద్ది అనారోగ్యం; ప్రయాణాలు.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం కూడా గత వారం మాదిరిగానే కలగావులగవు సంఘటనలతో గడుస్తుంది. కుటుంబంలో శుభ, సంతోష కార్యాలు జరుగుతవి. బంధు మిత్రుల రాకడ, విలువగల వస్త్రువాహనాలు కొనటం, మొదలయినవి వుంటవి. ఈ వారం స్థిరాస్తిని వృద్ధి చేసుకొనే అవకాశాలు వస్తవి. ప్రయత్నంతో ఈ అవకాశాలను ఉపయోగించుకొనటం మంచిది. కోర్టు, కచేరీలలో అధికారులవల్ల ప్రతికూల జరిగేటట్లు కనబడుతుంది. కాని, మీరు మీ బుద్ధి చాకచక్యంతో చిక్కులు రాకుండా నివారించుకోవచ్చు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకొనండి. ఈ వారం ప్రయాణాలు ఎక్కువ. 23, 24 తేదీలలో అనారోగ్యం; పెద్ద ఖర్చులు; గాయాలు తగలటం.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

గతవారంకన్నా ఈ వారం మరికొంత ప్రోత్సాహకరంగా వుంటుంది. ఇంతవరకు, అందుబాటులోనికి రాని, పెద్ద ప్రయత్నాలు, చిక్కు వ్యవహారాలు ఈ వారం రెండవ సగంలో క్రమంగా ఒక రూపానికి వస్తవి. ఈ సంబంధంలో ఈ వారంకన్నా వచ్చేవారం ఎక్కువ అనుకూలంగా ఉంటుంది. మీ ప్రతికక్షులు మీ దారికి అనుసరించి వస్తారు. స్థిరాస్తిని, విలువగల వస్త్రువులను పెంపుచేసుకొనే ప్రయత్నాలు ఫలవంతం అవుతవి. అధికారులవల్ల అనేక రకాల అనుకూలత, సహాయం జరుగుతుంది. వారం మొదటి భాగంలో మీరు చేసే ప్రయాణాలు విజయవంతంగా పూర్తి అవుతవి. ఉద్యోగంలో లోగడకన్నా మంచి స్థితి ఏర్పడుతుంది. 23, 24 తేదీలలో డబ్బు రాబడి, విజయవార్తలు; 25, 26 తేదీలలో వ్యావహారంలో రాబడికన్నా ఖర్చు అధికం; అనారోగ్యం.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం శుభ కాలం. ధనాదాయంలో బాగా అభివృద్ధి కనబడుతుంది. ఈ వారం స్వయంగా శుభ, సంతోష కార్యాలు నెరవేర్చటం, అప్పుల శుభ, సంతోష కార్యాలలో బాధ్యత వహించటం జరుగుతుంది. ఈ సంబంధంలో ప్రయాణాలు చెయ్యటం, డబ్బు ఖర్చు పెట్టటం చేస్తారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తలో చూచుకొనవలసి వుంటుంది. హోదా, గౌరవం పెరుగుతుంది. దూరపు ప్రదేశాలలో వుండే ఆప్తులవద్దనుంచి, అధికారుల వద్దనుంచి కార్యానుకూలతను తెలిపే ఉత్తర ప్రత్యుత్తరాలు వస్తవి. దైవపూజ, మంత్రోపాసనవంటి పనులకు ఈ వారం అనుకూలంగా ఉంటుంది. వ్యాపారంలో, ఉద్యోగంలో పెరుగుదల, లాభదాయకమైన కొత్త మార్పులు వస్తవి. 25, 26, 27 తేదీలలో పెద్ద ఖర్చులు; త్రిప్పటు.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఈ వారం స్థిరాస్తి సంబంధమైన లేనాదేనాలలో కొన్ని తీరని చిక్కులు తలయెత్తేటట్లు కనబడుతుంది. వీటివల్ల అసౌఖ్యం, డబ్బుఖర్చు కూడా ఏర్పడుతుంది. ఈ వారం అతి లాభకరమైన దూరపు ప్రయాణాలు ఉత్తరవు, పడమర దిక్కులలో చెయ్యటం జరుగుతుంది. ఈ ప్రయాణపు కాల వ్యవధులు మీ ఇష్టప్రకారం ఉండవు కాని, ఫలితం అనుకూలంగా వుంటుంది. లౌకిక కార్యకలాపాలలో ఒకప్పుడు మీకు సహాయం చెయ్యటానికి అంగీకరించని పెద్దమనుష్యులు కొందరు యిప్పుడు మీకు అన్నివిధాలా మద్దతు యిస్తారు. మంచి మనుష్యుల సహవాసం, మంచి ప్రసంగాలు వినటం సంభవిస్తవి. ఉద్యోగ, వ్యాపారాలలో ఈ వారం మంచి మార్పులు వస్తవి. 23, 24 తేదీలలో శుభ, పుణ్యకార్యాలు ప్రయాణాలు, డబ్బు రాబడి.

కుంభం: [ధనిష్ఠ 3, 4, పా, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం మొదటి సగంలో కార్యకలాపాలలో అడ్డంకులు ఎక్కువ. ప్రతిపని,—చిన్నదికానీ, పెద్దదికానీ—పెద్ద ఆందోళనను కలిగిస్తుంది. అవసరం లేకపోయినా, శ్రమపడటం, డబ్బుఖర్చు చెయ్యటం జరుగుతుంది. అధికారులవల్ల, తదితర పెద్దమనుష్యుల వల్ల వ్యవహార సందర్భాలలో ప్రతికూలత జరిగేటట్లు కనబడి, తరువాత ఉపయోగం జరుగుతుంది. పిల్లల అనారోగ్య, ఉపద్రవాలు ఈ వారం మొదటి సగంలో కొంత చికాకు కలిగించినా, రెండవ సగంలో ఏ విధమైన చిక్కు వుండదు. స్థిరాస్తి కోసం, ధనార్జన నిమిత్తం నిర్మించే యంత్రశాలల కోసం విరివిగా డబ్బు ఖర్చు అవుతవి. అతి ముఖ్యమైన ప్రయాణాలు నెరవేరుతవి. వ్యాపార, ఉద్యోగాలలో గత వారంవన్నా ఈ వారం ప్రోత్సాహకరమైన మార్పులు వస్తవి. 25, 26 తేదీలలో వాద వివాదాలలో విజయం; శుభకార్యాలు; వృత్తి వ్యాపారాలలో అనుకూలత.

మీనం: [పూర్వ భాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి.]

గత రెండు మూడు వారాలలో కనపడిన డబ్బు యిబ్బందులు ఈ వారం ప్రారంభం నుంచి క్రమంగా తగ్గుతూ వస్తవి. అయితే, ఈ వారం కూడా సర్దుబాటు చేసుకొనటానికి వీలుకాని పెద్ద ఖర్చులు వచ్చి పడుతవి. మాట నేర్పరితనంతో, ఎలుకుబడితో ఆ యిబ్బందులను ఒక మాదిరిగా సర్దుబాటు చేసుకొనగలుగుతారు. ఈ వారం త్రిప్పట ఎక్కువ. ఆప్తుల శుభ, సంతోషకార్యాల నిమిత్తం ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. స్థిరాస్తి, వాహనాలు మొదలయిన వాటి సందర్భంలో వ్యవహారాలు తలయెత్తవచ్చు. పిల్లల అనారోగ్యం మొదలయిన ఉపద్రవాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147/11 డి, బాలాజీనగర్, మద్రాసు—14.

బెంగళూరు, సెప్టెంబర్ 19—బెంగళూరు హత్యకేసులో కృష్ణ, మునుస్వామి, గోవిందరెడ్డిలపై విధించబడిన మరణ శిక్షను ధ్రువపరస్తూ మైసూరు హైకోర్టు నేడు వారు పెట్టుకొన్న అప్పీళ్లపై తీర్పు యిచ్చింది.

రూపవాణి

ఫిలిం పరిశ్రమాభివృద్ధి

ప్రజల జీవన ప్రమాణాభివృద్ధితోనే సాధ్యపడగలదని దిలీప్ కుమార్ సూచన

చలనచిత్రం అనేకమంది కలిసి కృషిచేసి రూపొందించేది. ఈ కృషిలో పాల్గొనేవారిలో నటుడు ఒకడు. అందులోని నాయకుని భూమిక ధరించేవాని బాధ్యత ఎక్కువైనది. చిత్రం కథకు ఒక విశిష్ట స్వరూపాన్నే గాక దాని రస సూర్తికి కూడా తోడ్పడేది అతడే కనక అతడు కీలక ప్రాధాన్యం వహిస్తున్నాడు. తన ప్రతిభావంతమైన అభినయంతో అతడు చిత్రం విజయానికి ఎక్కువగా తోడ్పడుమేగాక, 15, లేక 16 వేల అడుగుల చిత్రాన్ని ఒక మరువరాని అనుభూతిగా ప్రేక్షకులకు కలిగిస్తున్నాడు.

అయినప్పటికీ ఇదే సమయంలో ఒక అసమర్థుడైన నటుడు ఆ చిత్రంలోనే వుండి, చిత్రంలోని కథ, సినీరియో ఎంత బాగున్నప్పటికీ దాని ఫలితాన్ని ధ్వంసం చెయ్యగలడు.

మనదేశంలో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి కేమి, కళా పరిపోషణకేమి మనఃపూర్వకంగా కృషి చెయ్యగోరే నటుడు తనకు స్వాధీనంలో లేని కొన్ని శక్తులనుంచి ఏర్పడుతున్న అవరోధాల నెదుర్కొంటున్నాడు. అతడు తదేక దీక్షవలన, అన్వేషణా తత్పరతవలన, సేకరించుకొనే అనుభవంవలన తన అభినయాన్ని హావభావాలను, కంఠస్వరాన్ని ఏ పాత్రకు పడితే ఆ పాత్రకు వీలుగా విశిష్టంగా నిర్వహించే పరిస్థితిని సాధించగలడు.

అయితే దీనికి అతడు నటించబోయే కథ కూడా బాగుండాలి. తను ధరించే పాత్ర తోటి పాత్రలు కూడా అపూర్వమైన ఉత్తేజనాన్ని కలిగించగలిగేటట్లే వుండాలి.

నటుడు తన సమర్థతను పూర్తిగా వెల్లడించడానికి వీలుగా కథ, రచన, సినీరియో ఉత్తమ ప్రమాణంలో వుండాలి. దేశంలోని ప్రజల, ఆర్థిక, విద్యా, సాంస్కృత ప్రమాణాలు అభివృద్ధి పొందినపుడే ఫిలింపరిశ్రమ కూడా అభివృద్ధి నొందగలదు.

దేశంలో నిరక్షరాస్యత తొలగకుండా, ప్రజల ఆరోగ్య పరిస్థితి చక్కబడకుండా నటీ నటులు కళాకారులు ఉత్తమోత్తమమైన అభినయ కౌశలాన్ని ప్రదర్శించడానికి పూనుకొనడం అస్వాభావికమే కాగలదు.

గతానుగతికమైన చిక్కులతో మన దేశం యిప్పటికీ పీడించబడుతూ వుంది. భావి సముజ్జ్వలమై వుండగలదనే సూచనలు పెక్కు కానవస్తున్నప్పటికీ, ప్రజాసామాన్యం పరిస్థితి నిన్నటికంటె నేడువ్వదానిలో ఎక్కువగా మార్పొందివుండలేదు. ప్రజల దృక్పథంలో ఇంకా పెద్ద మార్పు రావలసివుంది. ఆ మార్పు రానిదే వారి అభిరుచి కూడా విశేషంగా మారజాలదు.

ఈ విధంగా అభిరుచిలో మార్పురాని ప్రజలు చిత్రాలలోని ఉత్కృష్టమైన విలువలను గ్రహింపజాలకపోవచ్చు. ప్రజలకు కావలసినదే ప్రదర్శించని నిర్మాత రంగంలో ఆట్టేకాలం నిలబడలేడు. కనక ఆదర్శాల కోసం తపించే నటుడు నిర్మాత సమస్యలను కూడా గమనించవలసి వున్నాడు. ఆదర్శ నటుడు ఆదర్శ చిత్రంలో అభినయించే లోజుకోసం ఆశించడంకంటె దేశంలోని ప్రజలంతా సుఖసంపదలతో ఆదర్శప్రాయమైన జీవనం సాగించగల పొరులతో కలకలలాడే పోగల లోజుకోసం నిరీక్షించాలి.

దేశంలోని పరిస్థితిని, ప్రజల పరిస్థితిని, వాణిజ్య పరిశ్రమలను నటుడు అలక్ష్యం చెయ్యజాలడు. వాటి సౌభాగ్యంపైనే తన అభినయ విశిష్టత ఆధారపడివుందని అతనికి తెలుసు. భారతీయ నటులను తరచు పాశ్చాత్య నటులతో పోల్చి చూస్తూ వుంటారు. పాశ్చాత్య నటీనటుల దృక్పథం కేవలం మానసికమైనది. భారతీయ నటీనటుల దృక్పథం మానసికమే కాదు. ఆధ్యాత్మికమైనది కూడా. కనక భారతీయ నటుడు అభినయంలో మహోన్నతమైన శిఖరాల నందుకోగలడు.

(స్క్రీన్‌లో వ్యాసం ఆధారంగా)

కథానిక రచనలో పోటీ

విద్యార్థులకు

మద్రాసు, సెప్టెంబర్ 20—మద్రాస్ క్రైస్తవ కళాశాల ఆంధ్ర భాషాభి రంజనీ సంఘాధ్యక్షులు శ్రీ పి. ఆర్. పి. ఫ్రాన్సిస్‌గారు ఇలా వ్రాస్తున్నారు:—

"మద్రాసు క్రైస్తవ కళాశాల ఆంధ్ర భాషాభి రంజనీ సంఘం తరపున కథానిక రచనలో పోటీ జరుప నిశ్చయించినాము. కథానిక ఆంధ్ర దేశ చరిత్రకు సంబంధించినదిగా వుండాలి. అనగా కథలో ఆంధ్ర వీరుల చరిత్ర ఆంధ్ర వీరాంగనల జీవిత గాథ కాని ఇతివృత్తంగా వుండాలని మా అభిప్రాయం. కథ పది పుటల (ఫుల్‌స్కేప్ సైజు) కలదిగా ఉండాలి. పుటకు ఒక ప్రక్కనే వ్రాయాలి.

"ఈ పోటీలో మద్రాసు, ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా విశ్వ విద్యాలయములకు చెందిన సకల కళాశాల విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే పాల్గొనవర్హులు.

"అక్టోబర్ 20 వ తేదీన గాని, అంతకు పూర్వం గాని కథానికలను ఆయా కళాశాలాధ్యక్షుల సంతకంతో శ్రీ. యస్. రామమూర్తి (సెక్రటరీ) 114, శిశైయార్ హోల్, మద్రాసు క్రిస్టియన్ కాలేజి, తాంబరం, చెంగల్పట్టు జిల్లా యను చిరునామాకు చేరేటట్లు పంపించవలయునని రచయితలను హెచ్చరిస్తున్నాము.

"పోటీలలో గెలుపొందినవారి కథానికలకు (ప్రథమ) ద్వితీయ బహుమానము లొసగబడును. బహుమానములు పొందిన కథానికలు గాని, పొందని కథానికలు గాని రచయితలకు పంపబడవు. ఆ కథానికలను పుస్తకముగా "బైండ్" చేయించి మా గ్రంథాలయము వారికి బహూకరిస్తాము."

సాంకేతిక పరీక్షలు

కర్నూలు, సెప్టెంబర్ 19—షార్ట్ హ్యాండ్, టైపురైటింగ్‌లలో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు అక్టోబర్ 25 వ తేదీనుంచి నవంబర్ 1 వ తేదీవరకు నిర్వహింపబడుగలవని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పరీక్షల నిర్వహణ శాఖవారు ప్రకటిస్తున్నారు.

బొబ్బిలి మంత్రి శ్రీ కవారంగారావు బెంగుళూరు చేయవలసిన ముఖ్యమైన పనులు సభలలో పాల్గొని శనివారం గౌరవ కార్యదర్శి మైసూరు వెళ్లారు.

సాయంసంధ్య రేడియో

(5 వ పేజీ తరువాయి)

పూర్తి పరిచయం చేసుకున్నది సుందరమ్మ.

"ఓహో! అలాగా"

"సంధ్య యింట్లో ఉందా?"

"ఆ! ఉన్నది. పిల్లకి నీళ్ళు పోస్తున్నట్లున్నది. లోపలికి పండి."

"భాస్కరం కూడా ఉన్నాడా యింట్లో?"

"వాడ్ని కూడా ఎరుగున్నా రేమిటి మీరు?"

"అయ్యో! అతన్ని ఎరగకపోవటమేమిటండి?" మీ ఆవిడ, భాస్కరమూను జరిపిన గ్రంథం నా కొక్కదానికే కాదు మా పేట పేటకూ తెల్సును. మీ కింకా తెల్సునేమో ననుకుంటున్నాను."

సరిగ్గా ఆవేళకు భాస్కరం మేడ దిగివచ్చాడు. అసురాధకు గొను తొడిగి తీసుకువచ్చింది. సంధ్య. ఈ మాటలు సంధ్యా, భాస్కరమూ యిద్దరూ విన్నారు

ఆవేదనతో, అసహ్యంతో ఆ రెండు నిమ్మటి హృదయాలు లోలోపలనే ఆక్రోశించినయ్. అంతకుమించిచేయగలిగిం దేమిటి? ఎటుబోయినా ఎదురయ్యే కొండరాతివంటి యీ అపవాదుతో అలలవంటి అంతరంగాలు అల్లకల్లోల మవుతున్నయ్.

అనూరాధ "మామయ్యా! నేనూ వస్తున్నా" అని కేకవేసినా వినిపించుకోకుండా భాస్కరం భారంగా అడుగులువేస్తూ బయటికి వెళ్ళిపోయాడు.

సంధ్య నిరాశతో దీర్ఘంగా నిట్టూర్చి అనూరాధను తీసుకుని వరండాలోకి వచ్చింది.

సుందరయ్య తువుక్కున ఉమ్మేసి చుట్ట అవతల పారేసి నిర్ఘాంతపోయి చూస్తున్నాడు.

సుందరమ్మ హోటికి కడిక్కిన తాళం వేసుకున్నది.

అనూరాధ మామయ్య బజారుకు తీసికెళ్ళలేదని గుక్కపట్టి ఏడుస్తుంటే. ఆ ఏడ్పునుమాన్పటం సంధ్యకు తరం కాలేదు. ఆ "గ్రంథం" ఏమిటో అడుగుదా మనుకున్న సుందరయ్య అడగటానికి వీలయింది కాదు అనూరాధ ఏడుస్తుండటంవల్ల.

"ఇంట్లో ఇంటిడు పనుందిస్తా"

సగం స్వగతంగా చెప్పుకుని సుందరమ్మ వెళ్ళిపోయింది.

నిశ్చలంగా నిండుగాఉన్న సుందరయ్య మనోసరస్సులో రాయి విసిరి పోయింది సుందరమ్మ. నిర్మలంగా, విశాలంగా ఉన్న అతని హృదయ సీమలో విష బీజాలు నాటిపోయింది సుందరమ్మ.

అలవాటు ప్రకారం భాస్కరం కాళ్ళు పార్క్ రోడ్డుకి దారితిశాయి. అతని మనసు అంతులేని ఆలోచనల వేడిమికి అట్టుడికినట్లు ఉడికిపోతున్నది. అక్కడ బెజవాడలో సంధ్యను ఆమె సవతితల్లి, యీ సుందరమ్మా కలిసి శతవిధాల బాధించారు. తనకీ, సంధ్యకీ లేనిపోని సంబంధాలు కల్పించి మనశ్శాంతిని పోగొట్టారు. ఏదో అదృష్టం బాగుంది సద్బాదయుల సన్నిధిలోకి వచ్చివడింది అని తను సంతోషిస్తున్నాడు.....బావ పువ్వులో పెట్టి పూజిస్తున్నాడు. అత్తయ్య పల్లెత్తు మాట అనటం లేదు. ఆ లోకంనుంచి యీ లోకానికి దిగివచ్చిన దేవతలాగ ఉంది. పిల్లల లాలన పాలన ఏమరటం లేదు. ఇనప్పెట్టి బాధ్యత, ఇంటి పెత్తనం పూర్తిగా తనే చూస్తూ బావకూ, అత్తయ్యకూ మనశ్శాంతి కల్గిస్తున్నది. తన విషయంలో మటుకు ఎంత శ్రద్ధగా ఉంటున్నది! రాధక్కయ్య గుర్తుకు వస్తున్నది.

పిల్లలయందు మాతృ వాత్సల్యం, బావయందు భర్తృప్రేమ, తనయందు సోదర శ్రద్ధ, అత్తయ్యందు భక్తి గౌరవాలు—ఆమె 'ప్రేమకు' రూపం. ఆమె రాగమం ౨. ఆమె సౌందర్యమూర్తి, సత్యం, శివం, సుందరం—జీర్ణించుకున్న స్నిగ్ధ స్త్రీమూర్తి.

మరి యీ పవిత్రమూర్తిని ఎందు కిలా బాధిస్తున్నారు? మూలకారణ మేమిటి??

వదే వదే ప్రశ్నించుకున్నాడు భాస్కరం—పార్క్‌కు ఒక చివర ఎవరూ లాని స్థలం చూసుకు కూర్చుని

మూల కారణం—యీ సుందరమ్మ తన యిద్దరి మధ్యా లేని పోని సంబంధాలు కల్పించి, నెత్తిన రుద్దే అపవాదులే కదూ? ఇద్దరూ ఒక చోట లేకపోతే యీ అపవాదు ఆవిర్భవించదుగా ?

అతని హృదయంమీది భారం చేల్తో తీసివేసినట్లయింది.

పార్క్ గడియారం ఒక గంట కొట్టింది. ఉలిక్కిపడి వైపు చూసుకున్నాడు—ఎనిమిదిన్నర.

పట్టణమంతా ఎలక్ట్రిక్ దీపాలతో దేదీప్యమానంగా వెలిగిపోతున్నది. పార్క్ రేడియోలోంచి వీణారవం శ్రావ్యంగా వినవస్తున్నది.

త్వర త్వరగా ఇంటివేపు నడిచాడు.

(సశేషం)

సినిమా

వార్షిక సంచిక

శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావుగారి సంపాదకత్వాన వెలువడుతున్న సినిమా పక్షపత్రిక వార్షిక సంచిక మా కార్యాలయం చేరింది.

ఇందులో ఆంధ్రా హాలీవుడ్, గురుశిష్య సంవాదంవంటి మామూలు శీర్షికలతో పాటు పెక్కు వ్యాసాలు, తమిళ హ్యోనటుడు కీ. శే. శ్రీ ఎస్. ఎస్. కృష్ణన్ జీవితచరిత్ర, పరిశ్రమకు సంబంధించిన వార్తలు విశేషాలు అనేకం కలవు.

సంచికవెల: నాలుగ ణాలు. కావలసినవారు "సినిమా" కార్యాలయం 62, ఉస్మాన్‌రోడ్డు, మద్రాసు—17 అని వ్రాయవచ్చు.

భద్రావతి, సెప్టెంబర్ 19—భద్రావతిలో రైస్‌మిల్లు కన్వు కూలిపోయిన సందర్భంలో గాయపడిన వారిలో మరొక ఆరుగురు నేడు మరణించారు. వీరిలో మొత్తం మరణించినవారి సంఖ్య 11 వరకు పెరిగింది. ఆసుపత్రిలో వున్న పరిస్థితి కూడా అత్యంత ప్రమాదకరంగా వుంది. ఈ ప్రమాదంలో అయిదుగురు మరణించినట్టు నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది.

ట్రిప్లికేన్ సంబంధిత ప్రదేశాలకు అవులు జరగడం పూర్తిలయ్యే వాటికి ఇండియా జనవరి ఉత్పత్తి స్వయంసమృద్ధతను సాధించగలదని వ్యవసాయ పరిశోధన సంస్థ చెయిర్మన్ డాక్టర్ రంధ్వా కలకత్తాలో అన్నారు.

రేడియో

(సెప్టెంబర్ 23, సోమవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు: 6-40 (స్టూ. రి); 7-0 (తె. వా) 7-15 టి. వి. విశ్వనాథన్ (హైదరాబాద్ నుండి రికా); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 వీణ: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 చల్లపల్లి కృష్ణమూర్తి: గాత్రం; 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయవార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషాలేమిటి? ఏ దేశమేగినా ప్రబోధగీయం; పౌరబాధ్యతలు: బహిరంగస్థలాలు—ప్రసంగం; గీతావళి; రైతుకి సూచనలు; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — మహాలయ అమావాస్య — రూపకం; 7-30 (స్టూ. రి): 7-45 (రి); 8-0 (రి); 8-30 ఎస్. వి. రమణమూర్తి: గాత్రం; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-45 సత్యభామా పరిణయం—పారిజాతం: సి హెచ్. ఎల్. నరసింహారావు; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 ఎ. వేదనాయకీ: గాత్రం; 1-30(రి); మధ్యాహ్నం: 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 అంబాసముద్రం కె. ఎస్. కృష్ణమూర్తి; 2-40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 2-50 ఎ. సుబ్బయ్య: వయొలిన్; సాయంత్రం: 5-0 (రి); 5-30 ఎ. ఆర్. దావూద్: సితార్; 6-15 ఎస్. సభాపతి అయ్యర్: వీణ; 6-45 చంద్రా పంపత్; 8-30 చర్చ (ఆం); 7-50 (రి); 8-30 శ్రీనివాస రాఘవన్; 9-30 ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, వి. ఎల్. వేదగిరి: వయొలిన్; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 (స్టూ. రి); 9-15 (ఆం. వా); 9-15 ప్రేమ తరంగ: నాటిక—రచన: ఎ. రామకృష్ణరావు; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 టి. వి. విశ్వనాథన్; 8-0 (ఆం. హిం. వా); 8-30 అంబాదాస్ ఆప్టే: రాగ్ మిశ్ర—కీర్తోడి—చిలలిత్ (ఏక్‌తాళ్). ధ్రుత్ (తీన్‌తాళ్); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 (రి); 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 జీనత్ బేగమ్: ఘజల్; 5-45 కరాటక సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ — విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ — విజయవాడ వలె; 7-30 (స్టూ. రి); 7-45 నో

గ్రహస్థితి:

భవిష్యఫలం

(గత సంచిక తరువాయి)

భాస్కరం పార్కునుండి ఇల్లు చేరుకోగానే ఇవ్వాళ ఇంత ఆలస్యం చేశారే? మీ బావగారు కూడా భోం చేయలేదు. మీ కోసం కని పెట్టుకు కూర్చున్నారు.

ఇంట్లో అడుగుపెట్టగానే సంధ్య చెప్పింది.

మేడ మెట్లు ఎక్కుతున్నవాడు వెనకకి తిరిగి కూశాడు. సంధ్య మొహంలో దాచి పెట్టుకున్న బాధ స్పష్టంగా కనిపించింది.

''ఆలస్యమయింది. ఇప్పుడే వస్తున్నాను''

భోజనాల దగ్గర సుందరయ్య సాయంత్రం విషయం ప్రస్తావించలేదు. ప్రస్తావిస్తే ఏమీ దాపరికం లేకుండా చెప్దా మనుకున్నాడు. అంతే గాక తన నిశ్చయం కూడా బయట పెట్ట దల్చుకున్నాడు. పత్నీస్తే నవిస్తరంగా సమాధాన మీయటానికి సంసిద్ధురాలుగా ఉంది సంధ్య. కాని, సుందరయ్య ప్రస్తావించనూ లేదు, ప్రశ్నించనూ లేదు.

పడుకొని భాస్కరం తన నిశ్చయాన్ని నెమరు వేసుకున్నాడు.

పడుకోబోతూ సంధ్య తను చెప్పదలచుకున్న దాంట్లో తప్పేమయినా ఉన్నదా అని ప్రశ్నించుకుని, తర్కించుకున్నది.

తెల్లవారింది.

అనూరాధ నిద్ర లేవలేదు.

సంధ్య లేవబోతే ఒళ్ళు వేడిగా తగిలింది. కంగారుపడి భర్తతో చెప్పింది.

ఇది ''ఫ్లూ'' సీజను కాబట్టి అది ఏ జ్వరమయినా కానీయండి ''ఫ్లూ''అంటే సరిపోతుంది. అలా అనుకుంటే రెండు విధాల లాభం ఉంది. జ్వరం తగ్గదేమో అనే భయం తప్పుతుంది. డాక్టరుని పిలవాల్సి నవసరం ఉండదు. ఎవరికీవారే వైద్యులు. ఏకషాయమో తాగుతారు. లేదా ఇంగ్లీషు మందు బిళ్ళ వేసుకుంటారు. రెండు మూడు రోజుల్లో తగ్గిపోతుంది.

సంధ్య అంటే కంగారు పడింది కాని, సుందరయ్య నిశ్చయంగానే ఉన్నాడు.

''అదే తగ్గుతుందిలే. ఇది ఫ్లూ ఏను. ఈ మందు బిళ్ళ వేసి కాఫీయిస్తే అని ఒక మందు బిళ్ళ ఇచ్చాడు సంధ్యకు.

భాస్కరం మేడ దిగి వచ్చాడు కాఫీకి. రాత్రి ఎటూ ఆవకాశం రాలేదు తనే ఉదయం ఊరికి వెళ్తున్నట్లు చెప్పటానికి. పోనీ కాఫీల దగ్గరి చెప్దాములే అనుకున్నాడు. కాని, అనూరాధకు జ్వరంగా ఉండటంతో చెప్పలేకపోయాడు.

కాఫీ త్రాగి మేడమీదికి పోయాడు.

ఎలా వెళ్ళటం? అనూరాధకు జ్వరం. జ్వరంలో ఉన్న పిల్లను వదిలిపెట్టి పోవటానికి మనసు ఒప్పుకోవటం లేదు.....వెళ్ళకూడదు. జ్వరం తగ్గాక వెళ్ళవచ్చును.

వెళ్ళకుండా ఎలా? వెళ్ళాలి.....త నిక్కడ ఉంటే సుందరమ్మ నోరు పెచ్చరిల్లుతుంది. పచ్చగావున్న కాపురాన్నిచూసి ఓర్వలేనిమనిషి. తను లేకపోతే ఆమె నోరు కట్టుబడటానికి అవకాశం ఉంది కాని. తను ఉండి ఆమె నోరు మూయించలేదు. అందుకే వెళ్ళాలి. అనూరాధ జ్వరం దేముంది. ఫ్లూఏగా ఇవ్వాళ కాకపోతే రేపు తగ్గుతుంది వెళ్ళాలి.

అలస్యం అమృతం విషం.

గబగబా పెట్టెలో పడేశాడు గుడ్డలు, పుస్తకాలు హోల్డాలు చుట్టుకుంటున్నాడు.

''మామయ్యా!'' అనూరాధ కంఠం.

వెనకి తిరిగి చూశాడు ఎవరూ లేరు. ఏదో బలహీనత ఆవరించింది. హోల్డాలు చుట్టటం ఆపి బాల్కనీలోకి వచ్చి నిల్చున్నాడు.

వెళ్లాలా? వెళ్లకుండా ఉండాలా?

సమస్య పరిష్కరించటం కష్టంగా ఉంది. రోడ్డు మీదికి చూశాడు.

సుందరమ్మ ఏదో బాళీ నంచి చేత్తో పట్టుకుని పోతున్నది. మార్కెట్టుకు కాబోలు. ఆమె చూపులన్నీ తమ యింటిమీదే! బహుశా ఆమె మనసు తమని గురించే ఆలోచిస్తూ ఉంటుంది. కొత్త కొత్త పథకాలు వేస్తుంటుంది. ఎలా తమని బాధించటమా?....

భయపడిపోయాడు భాస్కరం.

ఇందాకటి ''బలహీనతను'' తరిమికొట్టింది యీ భయం.

గబగబా గదిలోకి పోయి హోల్డాలు పట్టాడు.

మెట్లు దిగి క్రిందికి వచ్చాడు.

సంధ్య అనూరాధ మంచం దగ్గర నేలమీద కూర్చుని ఉన్నది. సుందరయ్య అట్లా దూరంగా పడక కుర్చీలో పడుకుని ఏదో ఆలోచిస్తున్నాడు.

భాస్కరాన్ని తిరిగి ''బలహీనత'' ఆవరించింది. గొంతు పెగిలింది కాదు.

''నేను బెజవాడ వెళ్తున్నాను బావా!''

''భయం'' బలహీనతను మరుగు పర్చింది.

భాస్కరం ఆ నాలుగు మాటలు అనగల్గాడు.

సంధ్యా, సుందరయ్యా ఇద్దరూ ఒకేసారి భాస్కరం మొహంలోకి చూశారు.

''ఇప్పుడేం పోతావు? అంత అర్జంటు పనేమి వచ్చింది ఇప్పుడు?'' అని వాళ్లిద్దర్లో ఎవరన్నా వారి మొహాల్లోకి సూటిగా చూస్తూ ''కాదు పోవాల్సిందే'' అని చెప్పే ధైర్యం అతనికి లేదు. ఆ విషయం గ్రహించుకున్న భాస్కరం మొహం పక్కకి తిప్పు కున్నాడు.

''ఎప్పుడూ? ఇప్పుడా?''

సుందరయ్య ఆశ్చర్య పోతూ ప్రశ్నించాడు.

''అవును! తొమ్మిది గంటల ప్యాసంజరుకు''

''పండగ వెళ్లేదాకా సెలవులున్నాయ్ అంటే నిగా మొన్న. మరి ఇప్పుడు పోతానంటావేం?''

''అవును..ఉన్నయ్ కాని వెళ్లాలి పనుంది''

ఆ పని యేమిటో సుందరయ్యకు తెలియక పోవటమే మంచిది అనిపించింది భాస్కరం మనస్సుకి. అందుకనే అతను వివరాలు దాచిపెట్టాడు. సంధ్య కంయినా తన నోటి మీదుగా చెప్పదలచుకోలేదు. ఒక వేళ గ్రహిస్తుందా గ్రహించనీ! అంతే కాని ఆమె కోసం తను చేస్తున్న త్యాగం చెప్తే ఆమె బాధ పడుతుంది. అది తనకు బాధాకరమైన విషయం.

''పోనీ పండగనాటి కయినా వస్తావా?''

''వీలుండక పోవచ్చును''

''నువ్వింత కఠినంగా ఎందుకున్నావో నాకు తెలియటంలేదు. భాస్కరం పోనీ చెప్పటం నీ కిష్టం లేకపోతే నేను బలవంతం చెయ్యను. కాని ఒక్క మాట గుర్తుంచుకో. నువ్వెక్కడ ఉన్నా యీ దసరా పండగకి యిక్కడికి వచ్చేవాడివి. రాకపోతే మీ అక్కయ్య ఊరుకుండేది కాదు. మీ అక్కయ్య పోయినా యీ రెండేళ్లనుంచి వస్తూనే ఉన్నావు. కాని యీ సారి మాత్రం యింటికి వచ్చినవాడివి కూడా పండగ కుండకుండా పోతున్నావు.''

అప్పటి దాకా బిగపట్టిన ధైర్యం పట్టు తప్పి పోయింది భాస్కరానికి. అక్కయ్య పండగకు తలంటి పోయటం, పిండి వంటలు వండి పెట్టడం మొదలైన దృశ్యాలన్నీ మనోపథంలో మెదిలినయ్. గుండెలు బరువెక్కినయ్. తనిలా అకస్మాత్తుగా యింట్లోనుంచి పోవటానికి ఎందుకు నిశ్చయించుకున్నాడో చెప్దా మనుకున్నాడు. కాని ఎంత పెగులుకున్నా నోరు రాలేదు.

భాస్కరం సుందరమ్మ నోటికి వెరిచి వెళ్తున్నాడని సంధ్య గ్రహించింది కాని యిలా పండగకు కూడా రాకుండా పోతున్నాడని అనుకోలేదు...ఇందు కేదో వేరే కారణ ముండి ఉంటుంది అనే ఉద్దేశంతో.

''నా దే మ యి నా లో న ము ం టే క్షమించండి'' అని అన్నది.

సంధ్య మాటలు సున్నితంగా ఉన్నా బరువెక్కిన భాస్కరం గుండెల్ని రంపపు కోత కోసినయ్.

''భాస్కరం! నువ్వు మీ అక్కయ్య లేదని పండగకి రాకపోయినా నీ బావ యింకా ఉన్నాడని మాత్రం మర్చిపోకు'' అని ఒక్క క్షణం ఆగి సంధ్య నుద్దేశిస్తూ.

''వాడికో యూబై రూపాయలు యియ్యి. పండగకి బట్టలు కుట్టించుకుంటాడు''

సుందరయ్య కంఠం గద్గదికమయింది. కళ్ళ చెమ్మ గిల్లాయి.

సుందరయ్య అన్న చివరి మాటలు సంధ్య హృదయాన్ని కోట్టి పెట్టినయ్! భాస్కరానికి అక్కయ్య లేదా? తనెవరు? అతనికన్నా వయసులో తను చిన్న కావచ్చు. అంత మాత్రాన అతని కక్కయ్యగా తన ధర్మం తను నిర్వహించ (టం) లేదా? సుందరమ్మకు భయపడి కాక ''రాధక్కయ్య'' లేదని ఇతను యిల్లు వదిలి పోవటానికి వీలు లేదు. ఈ గడప తొక్కనని నిశ్చయించుకోవటం సమంజసంకాదు.

''నేను డబ్బు యియ్యను. నా మొహంచూసి చెప్పండి. నేను మీ అక్కయ్యను కాదూ?''

ఆమె కంఠంలో గంభీరత తొణికిసలాడింది. సౌదర్యం ప్రతిఫలించింది.

భాస్కరానికి సంధ్య మొహం చూసే ధైర్యం లేక తలవంచుకునే.

''అలా అని నే అన్నానా?''

''మీ రంతగా పోవాలని పట్టు పట్టారు. కాబట్టి వెళ్లండి. కాని పండగకి మాత్రం రావటం మర్చిపోకండి...''

సంధ్య మాటలకు సుందరయ్య హృదయం ఆనంద బాష్పాలు రాల్చింది. అప్పటి సంధ్య రూపుకు సుందరయ్య మనసు మురిసిపోయింది.

అతని మనసులోని అనుమాన తరంగాలు అంతరించి పోయినయ్. హృదయ సీమలోని విషబీజాలు నశించి పోయినయ్.

ఈ రెండు సుకుమార హృదయాలని కట్టివేసిన రాగబంధం పవిత్రమైనది. ఆనర్థం చేసుకున్నాడని సుందరమ్మ అర్థం చేసుకోలేదు. ఆమె లాంటి వారికి యీ పవిత్రత అర్థం కాదు.

భాస్కరం మరేమీ మాట్లాడకుండా వాకిట్లోకి పోయి రిక్షా తీసుకు వచ్చాడు. పైనుంచి రిక్షా వాడిచేత పెట్టే హోల్డాలు క్రిందికి తెప్పించాడు. అనురాధ మంచం దగ్గరకి పోయాడు.

ఇందాకటినుండి బరుగుతున్న సంభాషణంతా ఆ పసి హృదయానికి అర్థం కాలేదు. కాని పెట్టే, హోల్డాలును చూసేసరికి భాస్కరం మామయ్య ఎక్కడికో వెళ్తున్నాడని గ్రహించగల్గింది.

''మామయ్యా! నేనూ వస్తా'' లేవబోయింది అనురాధ.

అనూరాధను పడుకోబెట్టి మంచం మీద కూర్చుని ఒళ్ళు నిమురుతూ.

''ఇప్పుడే వస్తాగా పడుకోమ్మా! మా అమ్మ కదూ?''

''అహ నేను వస్తా నీతో.''

''నీకీ బోలెడు బొమ్మలూ, బిస్కట్లూ తెస్తాగా.''

బొమ్మలూ, బిస్కట్లు అనేసరికి అనూరాధ కళ్ళు మెరిసినయ్.

''ఇన్ని తేవాలి. మంచివి'' అని చేతుల్లో చూపించింది.

భాస్కరం గడపదాటి వెళ్లిపోయాడు. గుండెలు మరీ బరువెక్కినయ్.

పదకొండు గంటలయింది. సంధ్య రెండు ముద్దలు తిందో లేదో.

''మామయ్యా! మామయ్యా! నేనూ వస్తా'' అన్న మాటలు విన్పించినయ్.

అనూరాధ కలవరిస్తున్నది. సంధ్య కన్నులు నయించింది కాదు. కంచంలో చెయ్యి కడుక్కుని అనూరాధ దగ్గరకు వచ్చి కూర్చున్నది.

''మామయ్యా! మామయ్యా!''

ఇంకా కలవరిస్తూనే ఉన్నది. ఒళ్ళు సలసలా కాగిపోతున్నది. కాసేని గ్లాసులో గ్లూకోసు నీళ్ళు కలిపి అనూరాధను లేపి పట్టింది.

''అమ్మా మామయ్యో వచ్చాడా?''

''వస్తాడమ్మా వస్తాడు. నీకీ బోలెడు బొమ్మలూ, బిస్కట్లూ''

''ఇంకెప్పుడమ్మా వచ్చే ది.''

సంధ్యకు చాలా భయంగా ఉంది. ఎన్నాళ్లని యీ పిల్లను మభ్యపెట్టటం? ఎలా నమ్మదా యించటం?

ఆ పగలూ, రాత్రి కలవరిస్తూనే ఉన్నది పిల్ల. జ్వరమేమీ తగ్గుముఖం పట్టలేదు.

సుందరయ్య డాక్టర్‌ని పిలుచుకు వచ్చాడు.

''పిల్ల మామయ్యకోసం దిగులుపడుతున్నది. పిలిపించండి. మందుకు తగ్గకపోవచ్చు'' అని చెప్పి డాక్టర్ యింజెక్షన్ చేసిపోయాడు.

అనూరాధ కలవరించినది కలవరించినట్లే ఉన్నది. మూసిన కన్ను తెరవలేదు. సంధ్య ఆ రాత్రి కన్ను మూయలేదు. దేముడిని ప్రార్థించినది ప్రార్థించినట్లే ఉన్నది అనూరాధ ఆరోగ్యంకోసం.

తెల్లవారింది—ఎలాగో.

ఎనిమిది గంటలకు డాక్టర్ వచ్చాడు. టెంపరేచర్ చూశాడు. నూటనాలుగు డిగ్రీలు. జ్వరమేమీ తగ్గలేదు. ఇంకో పెన్సిలిన్ ఇంజెక్షన్ యిచ్చాడు.

''పిల్ల మామయ్యని పిలిపించండి'' అని మరోసారి చెప్పిపోయాడు.

సుందరయ్య ఉత్తరం యిచ్చి మనిషిని పంపించాడు భాస్కరంకోసం.

కళ్లు తెరిచింది అనూరాధ. చుట్టూ ఎవరి కోసమో వెతుకుతున్నది.

''అమ్మా! మామయ్య రాలేదు?''

''వస్తాడమ్మా''

సంధ్య పాలు పట్టబోతే నోరు తెరవలేదు. ఎన్నిమాటలు చెప్పినా లాభం లేకపోయింది.

నిమిషాలు లెక్కపెట్టుకుంటూ కళ్లలో ఒత్తులు వేసుకుని భాస్కరం రాకకోసం ఎదురు చూస్తూ కూర్చున్నది సంధ్య. పోయిన మనిషయినా తిరిగి రాలేదు. ఇంకో మనిషిని పంపిస్తే తను ఒక ఉత్తరం యిచ్చి!

''అబ్బాయ్! గోపీ యిటు రామ్మా.''

ఎక్కడినుంచో అప్పుడే యింట్లోకి వచ్చిన గోపీని కేకేసింది.

గోపీ వలకలేదు. గదిలోకి పోయాడూ.

గోపీ యీ రెండు రోజులనుండి అసలు కనబడనే కనపడటం లేదు. మంచం దగ్గరకు కూడా రావటం లేదు. అన్నం తింటున్నాడో, నీళ్లు పోసుకుంటున్నాడో లేదో తనకు తెలియటం లేదు.

సంధ్య లేచి గదిలోకి పోయింది.

''నీళ్లు పోసుకున్నావా బాబూ?''

గోపీ మాట్లాడలేదు. మొహం పక్కకి తిప్పుకున్నాడు.

''పోనీ అన్నమయినా తిన్నావా?''

''నీకెందుకు నా విషయం? నా యిష్టం. తింటేతింటా—లేకపోతే లేదు'' ఎవరి కొట్టాడు గోపీ.

సంధ్య నిర్విణ్ణురాలై పోయింది ఆ సమాధానానికి. గోపీ తనకీ దూరంగా ఉంటున్నాడు అని అనుకుంటున్నది కాని యింతగా తనని ద్వేషిస్తున్నాడని ఆమె కనీసం వూహించనయినా వూహించలేదు.

'మంచీ—చెడూ తెలియని పసుగుడ్డులే' అని తన మనసును సమాధానపరచుకుని వంటింట్లోకి పోయి అత్తగారి నడిగింది గోపీ విషయం.

''ఏడివాడు. ఇటు పంపించు అన్నంపెట్టాను గంటసేపటి నుంచి వెతుకుతున్నాను. ఎక్కడెక్కడ తిరుగుతున్నాడో ఏమో నాకు కన్పిస్తేనా?''

సంధ్య నుల్లి గదిలోకి వచ్చి ''రా గోపీ! మీ అమ్మ అన్నం పెట్టుందిట పిలుస్తున్నది''అని అన్నట్టు నిల్చుంది.

గోపీ విదుల్చుకుని వంటింట్లోకి పోయాడు.

''ఏడికి నే వక్కర్లేదు.''

''ఇప్పుడే వస్తాగా పడుకోమ్మా! మా అమ్మ కదూ?''

''అహ నేను వస్తా నీతో.''

''నీకీ బోలెడు బొమ్మలూ, బిస్కట్లూ తెస్తాగా.''

బొమ్మలూ, బిస్కట్లు అనేసరికి అనూరాధ కళ్లు మెరిసినయ్.

''ఇన్ని తేవాలి. మంచివి'' అని చేతుల్లో చూపించింది.

భాస్కరం గడపదాటి వెళ్లిపోయాడు. గుండెలు మరీ బరువెక్కినయ్.

పదకొండు గంటలయింది. సంధ్య రెండు ముద్దలు తిందో లేదో.

''మామయ్యా! మామయ్యా! నేనూ వస్తా'' అన్న మాటలు విన్పించినయ్.

అనూరాధ కలవరిస్తున్నది. సంధ్య కన్నులు నయించింది కాదు. కంచంలో చెయ్యి కడుక్కుని అనూరాధ దగ్గరకు వచ్చి కూర్చున్నది.

''మామయ్యా! మామయ్యా!''

ఇంకా కలవరిస్తూనే ఉన్నది. ఒళ్లు సలసలా కాగిపోతున్నది. కాసేని గ్లాసులో గ్లూకోసు నీళ్లు కలిపి అనూరాధను లేపి పట్టింది.

''అమ్మా మామయ్యో వచ్చాడా?''

''వస్తాడమ్మా వస్తాడు. నీకీ బోలెడు బొమ్మలూ, బిస్కట్లూ''

''ఇంకెప్పుడమ్మా వచ్చే ది.''

సంధ్యకు చాలా భయంగా ఉంది. ఎన్నాళ్లని యీ పిల్లను మభ్యపెట్టటం? ఎలా నమ్మదా యించటం?

ఆ పగలూ, రాత్రి కలవరిస్తూనే ఉన్నది పిల్ల. జ్వరమేమీ తగ్గుముఖం పట్టలేదు.

సుందరయ్య డాక్టర్‌ని పిలుచుకు వచ్చాడు.

''పిల్ల మామయ్యకోసం దిగులుపడుతున్నది. పిలిపించండి. మందుకు తగ్గకపోవచ్చు'' అని చెప్పి డాక్టర్ యింజెక్షన్ చేసిపోయాడు.

అనూరాధ కలవరించినది కలవరించినట్లే ఉన్నది. మూసిన కన్ను తెరవలేదు. సంధ్య ఆ రాత్రి కన్ను మూయలేదు. దేముడిని ప్రార్థించినది ప్రార్థించినట్లే ఉన్నది అనూరాధ ఆరోగ్యంకోసం.

తెల్లవారింది—ఎలాగో.

ఎనిమిది గంటలకు డాక్టర్ వచ్చాడు. టెంపరేచర్ చూశాడు. నూటనాలుగు డిగ్రీలు. జ్వరమేమీ తగ్గలేదు. ఇంకో పెన్సిలిన్ ఇంజెక్షన్ యిచ్చాడు.

''పిల్ల మామయ్యని పిలిపించండి'' అని మరోసారి చెప్పిపోయాడు.

సుందరయ్య ఉత్తరం యిచ్చి మనిషిని పంపించాడు భాస్కరంకోసం.

కళ్లు తెరిచింది అనూరాధ. చుట్టూ ఎవరి కోసమో వెతుకుతున్నది.

''అమ్మా! మామయ్య రాలేదు?''

''వస్తాడమ్మా''

సంధ్య పాలు పట్టబోతే నోరు తెరవలేదు. ఎన్నిమాటలు చెప్పినా లాభం లేకపోయింది.

నిమిషాలు లెక్కపెట్టుకుంటూ కళ్లలో ఒత్తులు వేసుకుని భాస్కరం రాకకోసం ఎదురు చూస్తూ కూర్చున్నది సంధ్య. పోయిన మనిషయినా తిరిగి రాలేదు. ఇంకో మనిషిని పంపిస్తే తను ఒక ఉత్తరం యిచ్చి!

''అబ్బాయ్! గోపీ యిటు రామ్మా.''

ఎక్కడినుంచో అప్పుడే యింట్లోకి వచ్చిన గోపీని కేకేసింది.

గోపీ వలకలేదు. గదిలోకి పోయాడూ.

గోపీ యీ రెండు రోజులనుండి అసలు కనబడనే కనపడటం లేదు. మంచం దగ్గరకు కూడా రావటం లేదు. అన్నం తింటున్నాడో, నీళ్లు పోసుకుంటున్నాడో లేదో తనకు తెలియటం లేదు.

సంధ్య లేచి గదిలోకి పోయింది.

''నీళ్లు పోసుకున్నావా బాబూ?''

గోపీ మాట్లాడలేదు. మొహం పక్కకి తిప్పుకున్నాడు.

''పోనీ అన్నమయినా తిన్నావా?''

''నీకెందుకు నా విషయం? నా యిష్టం. తింటేతింటా—లేకపోతే లేదు'' ఎవరి కొట్టాడు గోపీ.

సంధ్య నిర్విణ్ణురాలై పోయింది ఆ సమాధానానికి. గోపీ తనకీ దూరంగా ఉంటున్నాడు అని అనుకుంటున్నది కాని యింతగా తనని ద్వేషిస్తున్నాడని ఆమె కనీసం వూహించనయినా వూహించలేదు.

'మంచీ—చెడూ తెలియని పసుగుడ్డులే' అని తన మనసును సమాధానపరచుకుని వంటింట్లోకి పోయి అత్తగారి నడిగింది గోపీ విషయం.

''ఏడివాడు. ఇటు పంపించు అన్నంపెట్టాను గంటసేపటి నుంచి వెతుకుతున్నాను. ఎక్కడెక్కడ తిరుగుతున్నాడో ఏమో నాకు కన్పిస్తేనా?''

సంధ్య నుల్లి గదిలోకి వచ్చి ''రా గోపీ! మీ అమ్మ అన్నం పెట్టుందిట పిలుస్తున్నది''అని అన్నట్టు నిల్చుంది.

గోపీ విదుల్చుకుని వంటింట్లోకి పోయాడు.

''ఏడికి నే వక్కర్లేదు.''

అప్పుడే వచ్చారు అందరూ యింటికి అన్నీ పూర్తి చేసుకుని. ఒక్కొమూల ఒక్కొరు కూలబడ్డారు దిగులుగా.

దూరంగా రైలు కూత కూసింది. అది ఎవరికీ విన్పించలేదు. అయిదు నిమిషాలకి జట్కా వచ్చి మేడ ముందు ఆగింది. అది ఎవరూ గమనించలేదు,

భాస్కరం బండి దిగి యింట్లోకి వచ్చాడు ''అమ్మాయి కెలా ఉంది?'' అంటూ. సమాధానం శూన్యం.

దసరా పండుగకి గుంటూరు వద్దామని అంతకు క్రితం రాత్రి బెజవాడ వస్తే యిట్లా మనిషి వచ్చిపోయినట్లు, అనూరాధ తన కోసం జ్వరంలో కలవరిస్తున్నట్లు యింటివారు చెప్పే సరికల్లా బయల్దేరి వచ్చాడు.

భాస్కరం చెప్పేది ఎవరూ విన్పించుకోలేదు. కాదు—విన్నారు. విని ఊరుకున్నారు.

అతడు కూడా యింకో మూల కూలబడ్డాడు. ఏదో అదృశ్యశక్తి అకారణ ద్వేషంతో తన హృదయంలో యినపముళ్ల గుత్తితో కెలుకుతున్నది. తన మనసును మరలో వేసి గిరగిరా తిప్పుతున్నది. ఎందుకుగాను యీ శిక్ష? చూపులు కూడా అందలేదు. అంతనేరం ఏం చేశాడు తను?

నడవలేక నడవలేక నడుస్తున్నది గడియారం. సూర్యుడు అతి కష్టంమీద నడినెత్తికి వచ్చాడు.

సుందరమ్మ వచ్చి పరామర్శించింది సంధ్యను.

''అయ్యో! పిల్ల పోయిందటగా!''

సంధ్యకు సమాధానం చెప్పే ఓపిక లేక పోయింది.

''ఒక్కొక్కరు కాలు పెట్టారంటే ఆ యింటికి శని ప్రవేశించినట్టే. నువ్వూ, నేనూ దిగులుపడి ఏం లాభం? నీ పాదం అటువంటిది కాబోలు.''

సంధ్య హృదయం 'భగ్గు' మంది. ఇంత వరకు తన నెవరూ ఇలా హింసించలేదు! మాతృహీనులను కనిపెట్టి ఉందామని వస్తే నీ శని వల్లనే పిల్ల చనిపోయిందని అంటుందేమిటా యీమె? సంధ్య నిస్సహాయురా లయిపోయింది.

''పిల్లపోతే పోయిందిగాని ఊళ్లమీద పోయిన భాస్కరం యింటికి తిరిగి వచ్చాడుగా. ఇక నీకు దిగు లెందుకు?''

వచ్చిన పామును చంపటానికి సర్దాపడే వాళ్లలో సుందరమ్మ ఒకతె.

ఆమె సూటీ పోటీ మాటలు వినలేక సంధ్య లేచి గదిలోకి పోయి కూర్చుంది.

ఏమిటి తన జీవితం? ఇంతవరకు అన్నీ కష్టాలే. ఒక్కనాడూ సుఖ మెరుగదు. ఎవరి కయినా తనమయోగించిందా అంటే తెలియదు. ఇకముందయినా ఉందా? గోపీకి తన పొడ గిట్టటం లేదు. 'అమ్మ' అవసరం ఉన్న అనూరాధ ఇక లేదు. ఆయనకూ, అత్తయ్యకూ తను చేసి పెట్టే దేముంది. వాళ్ల పనులు వాళ్లే చూసుకోగలరు. భాస్కరం విషయంలోనూ అంతే! తనవసరం ఎవరికీ లేదు. తనది నిరర్థకపు బ్రతుకు. తను దురదృష్టవంతురాలు. సుందరమ్మ చెప్పినట్లు తన దురదృష్టంవల్లనే, తన శనివల్లనే అనూరాధ చనిపోయిందా? దురదృష్టం, శని మాట ఎలా ఉన్నా అనూరాధ చావుకు తనే కారణం. ఇద్దరూ ఒకచోట ఉండటం మంచిది కాదని భాస్కరం యింట్లోంచి పోయాడు. ఆ భాస్కరం కోసం కలవరించి కలవరించి చనిపోయింది అనూరాధ. కాబట్టి తనే కారణభూతురాలు అనూరాధ చావుకు. భాస్కరం మనశ్శాంతి పోగొట్టుకోవటానికీ తనే కారణం. అన్ని అనర్థాలకీ తనే కారణం. తనే యింట్లో లేకపోతే పొయిం దేమీ లేదు. భాస్కరం వివాహం చేసుకుని భార్యచేత యింట్లో వాళ్లందరికీ చెయిస్తాడు.

సమయంకోసం ఎదురుచూస్తూ నిమిషాలు లెక్కపెట్టుకుంటూ కూర్చున్నది సంధ్య.

గోడ గడియారం పదకొండు గంటలు కొట్టింది.

కాంతమ్మ వంటింట్లో కొంగు పర్చుకుని గడుమీద తలపెట్టుకు పడుకుని కళ్లు మూసుకున్నది. సుందరయ్య పడకగదిలోకాక దక్షిణపు గదిలో నులక మంచంమీద పడుకుని నిద్ర పోతున్నాడు. భాస్కరం మధ్యాహ్నం మనగా పోయి ఇంతవరకు యింటికి తిరిగిరాలేదు. గోపీ ఎక్కడ తిరుగుతున్నాడో ఏమిటో అంతులేదు. ఎవరింట్లోనో ఉండి ఉంటాడు.

అది మంచి సమయ మనిపించింది సంధ్యకు. మెళ్లోని పుస్తెలతాడు తీసి ఇనప్పెట్టెలో పెట్టి, ఇనప్పెట్టె తాళం చెవులు పడక గదిలోని పందిరి మంచం తలదిక్కున దిండుక్రింద పెట్టింది. మొహాన పావలా కాసంత బొట్టు పెట్టుకుంది. గోడనున్న సుందరయ్యఫొటోకి నమస్కరించింది. కట్టుబట్టలతో ఇల్లు విడిచి రోడ్డుమీదికి వచ్చి నందుకు తిరిగింది.

అకారణంగా మేఘాలు అష్టమి చంద్రునికి అడ్డుపడ్డయ్...లోకం గుడ్డి వెలుతురులో కళావిహీనంగా ఉంది, తన బ్రతుకులాగానే.

వెళ్లి వెళ్లి వెనక్కు తిరిగి చూచింది సంధ్య. వేలాది విద్యుద్దీపాల వెలుగుల వెల్లువలో పట్నం—వందు వన్నెల్లో ప్రియుని పరిష్వంగంలో పులకించిపోయే ప్రియురాలిలాగా... పరవళ్లై పోతున్నది.

అందులో ఒక్క దీపకాంతి తన జీవితంమీద ప్రసరిత మవకూడదూ? తన బ్రతుకును కమ్మి వేసిన కాటుక చీకట్లో ఒక్క కొవ్వొత్తి వెలిగించకూడదూ...ఆ పరమేశ్వరుడు? అందరూ దయామయు డనే అతడు తన విషయంలో యింత దయాహీనుడు కావడానికి కారణం ఏమిటో?

ఎప్పుడూ దూరం నడిచి ఎరుగని సంధ్య కాళ్లు తడబడుతున్నాయ్. అనుభవించని ఏకాంతానికి గుండె దడ దడలాడుతూ వున్నది. ఆపరేషను బల్లమీది మనిషికి మత్తు వదలి మనసు తెలిసినట్లు—ఆమెను అనంతమైన భయం చుట్టుముట్టింది. ఏదో బలహీనత నరనరాన్ని గుంజివేసింది.

ఒక చెట్టుకింద కూలబడింది.

ఆలోచించగా ఆలోచించగా ఆమెకు ఈ పలాయనంలో తన స్వార్థమే అమితమేమో అనిపించింది.—అందరి కళ్లు కప్పి, కేవలం తను పోగొట్టుకున్న మనశ్శాంతి కోసం...తన జీవితాన్ని కుట్టివేసిన పెంజీకటి తెరలలో ఊపిరాడక తను యిలా వచ్చేసింది....కాని...

కాని అక్కడ వాళ్ల గతేమిటి?

శూన్యార్థ భాగంతో బ్రతుకు బండి లాగలేక ఒంటరితనంతో వేగలేక, జారిగా తనకు చేతినందించిన ఆయన (సుందరయ్య) స్థితి తిరిగి ఏ వరాలుతుంది? శిశ్శిలం దారిలో గాడి తప్పిన బండి అయితే అందుకు కారణం ఎవరు?

అత్తగారు నేడో రేపో కళ్లు మూయవచ్చు తప్పదు.

తల్లిలేని గోపీ గతి ఏమిటో? తన పిలుపుల్లో... తన మనసును అర్థంచేసుకోలేక పోయినా, ఉండి

(మిగతా 4 వ పేజీలో)



ఉయ్యూరు సహకారభూమి తనఖా బ్యాంకు పాలకవర్గం సభ్యులతో ఆంధ్రప్రదేశ్ సహకారశాఖా మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ బహదూర్‌గారు, సహకారసంఘాల రిజిస్ట్రార్ శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారలు

సాయంసంధ్య

శ్రీ కొండముది హనుమంతరావు

మాత్రం మర్చిపోకు'' అని ఒక్క క్షణం ఆగి సంధ్య నుద్దేశిస్తూ.

''వాడికో యూబై రూపాయలు యియ్యి. పండగకి బట్టలు కుట్టించుకుంటాడు''

సుందరయ్య కంఠం గద్గదికమయింది. కళ్ళ చెమ్మ గిల్లాయి.

సుందరయ్య అన్న చివరి మాటలు సంధ్య హృదయాన్ని కోట్టి పెట్టినయ్! భాస్కరానికి అక్కయ్య లేదా? తనెవరు? అతనికన్నా వయసులో తను చిన్న కావచ్చు. అంత మాత్రాన అతని కక్కయ్యగా తన ధర్మం తను నిర్వహించ (టం) లేదా? సుందరమ్మకు భయపడి కాక ''రాధక్కయ్య'' లేదని ఇతను యిల్లు వదిలి పోవటానికి వీలు లేదు. ఈ గడప తొక్కనని నిశ్చయించుకోవటం సమంజసంకాదు.

''నేను డబ్బు యియ్యను. నా మొహంచూసి చెప్పండి. నేను మీ అక్కయ్యను కాదూ?''

ఆమె కంఠంలో గంభీరత తొణికిసలాడింది. సౌదర్యం ప్రతిఫలించింది.

భాస్కరానికి సంధ్య మొహం చూసే ధైర్యం లేక తలవంచుకునే.

''అలా అని నే అన్నానా?''

''మీ రంతగా పోవాలని పట్టు పట్టారు. కాబట్టి వెళ్లండి. కాని పండగకి మాత్రం రావటం మర్చిపోకండి...''

సంధ్య మాటలకు సుందరయ్య హృదయం ఆనంద బాష్పాలు రాల్చింది. అప్పటి సంధ్య రూపుకు సుందరయ్య మనసు మురిసిపోయింది.

అతని మనసులోని అనుమాన తరంగాలు అంతరించి పోయినయ్. హృదయ సీమలోని విషబీజాలు నశించి పోయినయ్.

ఈ రెండు సుకుమార హృదయాలని కట్టివేసిన రాగబంధం పవిత్రమైనది. ఆనర్థం చేసుకున్నాడని సుందరమ్మ అర్థం చేసుకోలేదు. ఆమె లాంటి వారికి యీ పవిత్రత అర్థం కాదు.

భాస్కరం మరేమీ మాట్లాడకుండా వాకిట్లోకి పోయి రిక్షా తీసుకు వచ్చాడు. పైనుంచి రిక్షా వాడిచేత పెట్టే హోల్డాలు క్రిందికి తెప్పించాడు. అనురాధ మంచం దగ్గరకి పోయాడు.

ఇందాకటినుండి జరుగుతున్న సంభాషణంతా ఆ పసి హృదయానికి అర్థం కాలేదు. కాని పెట్టే, హోల్డాలును చూసేసరికి భాస్కరం మామయ్య ఎక్కడికో వెళ్తున్నాడని గ్రహించగల్గింది.

''మామయ్యా! నేనూ వస్తా'' లేవబోయింది అనురాధ.

అనూరాధను పడుకోబెట్టి మంచం మీద కూర్చుని ఒళ్ళు నిమురుతూ.

''ఇప్పుడే వస్తాగా పడుకోమ్మా! మా అమ్మ కదూ?''

''అహ నేను వస్తా నీతో.''

''నీకీ బోలెడు బొమ్మలూ, బిస్కట్లూ తెస్తాగా.''

బొమ్మలూ, బిస్కట్లు అనేసరికి అనూరాధ కళ్ళు

ముద్దాత్త:

ప్రస్తాత: మేషంలో కేతువు; బుధుడు 2 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నారుసింహంలో తరువాత కన్యలో; కన్యలో సూర్య, కుజ, గురువులు; తులలో రాహువు, శుక్రుడు 4 వ తేదీ ఉదయం 9 గంటలనుంచి తులలో తరువాత వృశ్చికంలో శని; చంద్రుడు వృశ్చిక, ధనుర్మకర, కుంభాలలో.

* * * *

ఒంగోలు ధరి 29,30,1,2 తేదీలలో పెరిగే సూచనలున్నవి.

చీరుపేదగ వస్త్రం, నూనె ధరలు 29, 30 తేదీలలో మందంగా వుండి, తరువాత పెరుగును.

మేషం: [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం వ్యవహార సందర్భాలలో వికాకులు తలయెత్తి డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుంది. అధికారులవల్ల ఆశించినంత సహాయం జరుగక పోవచ్చును. కాని, మీరు అధైర్యపడక, హుషారుగా, వ్యవహారాలను ముందుకు సాగించినట్లయితే, కొంత ఉపయోగం ఉంటుంది. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకొనవలసి వుంటుంది. ఈ వారంలో డబ్బులు లేనాలేనాల సందర్భంలో బంధువులతో తగాదాలు రావచ్చు. వృత్తి వ్యాపారాలలో ఈ వారం ఖర్చు ఎక్కువ. అందుకు తగినంత సికరపు ఆదాయం వచ్చేటట్టు కనపడదు. పిల్లల వల్ల శ్రమ. అశాంతి ఎక్కువ. శివస్తోత్ర పారాయణం. సూర్య నమస్కారములు జరుపుకుంటేమంచిది, 2, 3, 4 తేదీలలో బంధుమిత్రుల తాకిడి. వినోద, విలాసాలు, ప్రయాణాలు.

వృషభం: [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఎప్పుడో లాభం రాగల అవకాశాలు గల పెద్ద ప్రయత్నాల మీద, ఇప్పుడు విశేషంగా డబ్బు, ఖర్చు చెయ్యవలసి వస్తుంది. ఈ వారం ఆరోగ్యంలో చిక్కులు రావచ్చు. నరాల పటుత్వం కొంత కుంటుపడుతుంది. కాళ్లలో గాయాలు తగలటం, లేక, అటువంటి యితర ఉపద్రవాలు ఏర్పడటం జరుగువచ్చు. ఈ వారం కొత్తగా కొన్ని కోర్టు వ్యవహారాలు తలయెత్తి వాటి నిమిత్తం దూరపు ప్రయాణాలు చేస్తారు. ఈ వారం మొదటి సగంలో వున్న చికాకులువస్తవి. రెండవ సగంలో తగ్గుతవి. పిల్లల, శుభ, సంతోష కార్యాలు ఒక నిర్ణయానికి వస్తవి. వ్యాపార, ఉద్యోగాలలో ఈ వారం కొంత ప్రోత్సాహకరమైన మార్పులు వస్తవి. తక్కువ శ్రమతో ఎక్కువ ప్రయోజనం పొందటానికి అవకాశం ఉన్న కాలమిది. 2, 3, 4 తేదీలలో డబ్బు రాబడి, పెద్ద ఖర్చులు, పుణ్యకార్యాలు.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

మనస్సుకు కలవరాలు ఎంత తగ్గించుకొంటే అంత మంచిది. ఈ వారం మీ మిత్రులు కొందరు అనుకోకుండా పెద్ద సహాయాలు చేస్తారు. ఇందువల్ల మీ వ్యాపార ఉద్యోగాలలో

అజీర్తి పోగొట్టడానికి
లక్షింపబడింది.
HEWLETT'S
MIXTURE
ప్రపంచమంతటా డాక్టర్లచే శిఫారసుచేయబడి
వైద్యశాస్త్రరీత్యా నమ్మదగి పేరొందిన ఔషధం
Sole Proprietors.
C. J. HEWLETT & SON
(INDIA) PRIVATE LTD.,
MADRAS-3.

R.S.
DAYAL
INK REGD
దయాల్ ఇంక్
BEST FOR ALL PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA

'1958' సం॥ పాకెట్ డైరీ
గ్రామమునకు 5 గురికి మించకుండా, 15 గురి చదువను వ్రాయను తెలిసిన పెద్ద మనుష్యుల అడ్రసులు పూర్తి వివరములతో తెలిసిన వారికి పంపబడును. ఆయుర్వేద వైద్యులయొక్కయు, ఆయుర్వేదాభిమానులయొక్కయు అడ్రసులకు ప్రాముఖ్యత నొసంగబడును. వ్రాసినవారు గాని, వ్రాసిన పేరులు గాని వ్రాయరాదు. అడ్రసులు కరెక్టుగా పంపినవారికి మాత్రమే పంపబడును. కొందికాలము మాత్రమే.
ఇండియన్ మెడిసన్, దూబగుంట నివాస్, విజయవాడ—2

బాల్ఫ్ 1929 పేటెంట్
పసిపిల్లలు
చర్మరోగములు, పొడిచర్మము, పొక్కులు, పొట్టతో చికిత్స, నొప్పులు, కాలుగాలిన గాయములు, కాలిపగుళ్లు
రెడ్డి & కో.
గోపాలపురం. తూ.గో.జి.

తారాబలం-చంద్రబలం

1957 సెప్టెంబర్ 29 వ తేదీ ఆదివారంనుంచి అక్టోబర్ 5 వ తేదీ శనివారంవరకు

గౌరవ హోదాలో చాలా ముఖ్యమైన మంచి మార్పులు వస్తవి. ఈ వారం మీరు తాత్కాలికంగా డబ్బు సర్దుబాట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మీరు ధైర్యంతో నమ్మివున్న పెద్ద మొత్తాలు కొన్ని సరియైన సమయంలో చేతిలోనికి రావు. వీటిని మనస్సులో పెట్టుకొని, సైన పెట్టుకొన్న కార్యకలాపాల సందర్భంలో కొంత యిబ్బంది పడవలసి వస్తుంది. స్థిరాస్తిని అభివృద్ధి చేసుకొనే అవకాశాలు వస్తవి. 30, తేదీలలో డబ్బు రాబడి, అధికారుల వల్ల కార్యానుకూలత, సంఘ గౌరవం.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

మనశ్శాంతిని సంపాదించుకొనటానికి అవసరమైన అన్ని హంగులు ఈ వారం అమరుతవి. చాలాకాలం నుంచి తెగటారకుండా ఉంటున్న మొండి వ్యవహారాలు కొన్ని ఈ వారం అతి తేలికగా, ఒక పరిష్కారానికి వస్తవి. డబ్బు విషయంలోకూడా, ఈ వారం ప్రోత్సాహకరంగా ఉంటుంది. మీ చిక్కులను తొలగించటానికి మీ జీవితపు పురోభివృద్ధికి తోడునడవటానికి కొందరు కొత్త ఆప్తులు, ఈ వారం దొరుకుతారు. దైవబలానుకూలతవల్ల, మీ మనస్సు అనేక తాపత్రయాల మీదనుంచి వెనక్కు, తరుగుతుంది. సాధు సజ్జన సహవాసం దొరుకుతుంది. పిల్లల శుభ, సంతోష కార్యాలు చేతికి అంది వస్తవి.స్థిరాస్తిని పెంపు చేసుకొనగలుగుతారు. 29,30 తేదీలలో డబ్బుకోసం శ్రమ, పుణ్యకార్యాలు, సంఘంలో గౌరవాభివృద్ధి.

సింహం: [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

డబ్బు రాబడి, వ్యాపార ఉద్యోగాలు— ఈ సంబంధంలో, గత వారంకన్నా, ఈ వారం చాలా అనుకూలంగా వుంటుంది. మాట పలుకుబడి బలంతో పెద్ద వ్యవహారపు మెలికలను, విడగొట్ట కలుగుతారు. విలువగల స్థిరాస్తిని సంపాదించుకొనటానికి వసతి ఏర్పడుతుంది. మీతో ఇంకా కొంతమందిని చేర్చుకొని సంఘంగా వ్యాపారంవంటివి ప్రారంభం చెయ్యటానికి ఈ వారంలో అవసరాకాశాలు వస్తవి. అందుకు కావలసిన అధికార సహాయం, ఆర్థిక సహాయం అన్నీ దొరుకుతవి. కోర్టు, కచేరీలలో ఈ వారం జయప్రదంగా వుంటుంది. కార్యకలాపాల వొత్తిడి ఎక్కువ. శుభ, పుణ్యకార్యాలు నెరవేరుతవి. 2, 3, 4 తేదీలలో సాహసకార్యాలలో దిగవద్దు. స్పెక్యులేషన్, రేసువంటి పనులలో ప్రవేశిస్తే నష్టం వస్తుంది. అనారోగ్యం.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

గతవారం కన్నా ఈ వారం కొంత బాగుంటుంది. డబ్బు చిక్కులు, వ్యాపార చిక్కులు తగ్గుతవి. ఆరోగ్యం కూడాగడ కన్నా బాగుంటుంది. ఈ వారంనుంచీ జీవితపు నడకలోనే, కొన్ని మంచి మార్పులు వస్తవి. అప్రయత్నంగా పిల్లల శుభకార్యాలు నెరవేరే సూచనలున్నవి. ఈ వారంలో విలువగల వస్త్రవాహనాలు, ఆస్తి మొదలైన వాటిని సంపాదించుకొనగలుగుతారు. ఇతరులకు మాటనేర్పుతో పెద్ద సహాయం చేస్తారు. ఈ వారం రెండవ భాగంలో దూరపు ప్రయాణాలు సుఖవంతంగాను, లాభదాయకంగాను సాగుతవి. ఉద్యోగ, వాహ్యాలలో ఈ వారం ముఖ్యమైన మేలు జరుగుతుంది. గౌరవం, సుఖం, రాబడిపెరిగే అవకాశాలు ఉన్నవి. 3, 4, తేదీలలో పుణ్యకార్యాలు, శుభవార్తలు, స్థిరాస్తి పెరుగుదల.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం ఒకదరిని ఎంత ప్రోత్సాహవంతంగా ఉంటూ ఉంటుందో, యింకొకరిని అంత చికాకుగా ఉంటుంది. ఈ వారంలో డబ్బురాబడి, మీరు అనుకొన్నదాని కన్నా అధికంగా వుంటుంది. అయితే, మీకు అసంతృప్తిని, అశాంతిని కలిగించే ఖర్చులు కూడా ఈ వారం ఎక్కువ తటస్థ పడుతవి. మాట గౌరవం కాపాడుకొనటానికి ఎంత పాటుపడుతారో, అంతకు రెట్టింపు బెడద పైన పడుతుంది. స్వతం మనుష్యులే మీ కష్ట సుఖాలను అర్థం చేసుకోలేక పోవడం వల్ల యిబ్బందులు ఎక్కువ అవుతవి. స్థిరాస్తిని పెంపుచేసుకొనే అవకాశాలు కనబడుతవి. బంధువుల రాకపోకల తాకిడి ఉంటుంది. పిల్లల క్షేమారోగ్యాల విషయంలో కొంత జాగ్రత్తగా ఉండాలి. 2,3 తేదీలలో వృత్తి వ్యాపారాలలో లాభం, పుణ్యకార్యాలు, ప్రయాణాలు.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

గత నాలుగైదు వారాలకన్నా ఈ వారం కొంత మేలుగా ఉంటుంది. వృత్తి, ఉద్యోగ సంబంధంలో యింతకూ, ఎంత ప్రయత్నించినా ఒక దారికి రాని ఆలోచనలు ఈ వారం ఒక కార్యరూపం పొందటానికి అవకాశం కనబడుతుంది. అతి ముఖ్యమైన ప్రయాణాలు చెయ్యటం సంభవిస్తుంది. మొండిగా పడివున్న వ్యవహారాలు ఒక పరిష్కారానికి వస్తవి. ఇతరుల వద్ద చిక్కుకొని ఉన్న డబ్బు, చేతికి వస్తుంది. యంత్రశాలల వంటి వాటిమీద ఈ వారం డబ్బు ఖర్చు చేస్తారు. ఈ ఖర్చు ఎక్కువ ప్రయోజనం కొద్ది రోజుల తర్వాత కనబడుతుంది. వారం మొదటి సగంలో పిల్లల ఆనారోగ్యం కొద్దిగా చికాకు పెట్టుతుంది. 3, 4, 5 తేదీలలో వ్యవహార అనుకూలత; డబ్బు రాబడి; వృత్తిలో ప్రోత్సాహకరమైన మార్పులు.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం నుంచి మీరు డబ్బు విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలి. మీరు మీ రాబడిని చూచి, బాధ్యతలను ప్రయత్నాలను పైన పెట్టుకొనటం మంచిది. తెలియకుండా అనాలోచితంగా ముందుకు గంతువేస్తే, తర్వాత చిక్కులలో నిగుళ్ళాడవలసి వస్తుంది. ఈ సమయంలో మీరు అన్నిటికన్నా మీ ఆరోగ్యాన్ని గురించి ఎక్కువ జాగ్రత్తగా వుండాలి. వాతదోషం వల్ల ఉపద్రవాలు వస్తవి. కోర్టు కచేరీ వ్యవహారాలలో గెలుపు కనబడుతుంది. ప్రెక్యులేషన్‌వంటి పనులలో అనుకూల లక్షణాలు కనబడినా, వాటివల్ల లాభప్రయోజనం ఉండదు. వ్యాపార, ఉద్యోగాలలో కొంత అభివృద్ధి వాతావరణం కనబడుతుంది. 1,2,3 తేదీలలో రాబడిని మించిన ఖర్చులు; త్రిప్పట; పుణ్యకార్యాలు.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4, పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఈ వారం మొదటి సగంకన్నా రెండవ సగం చాలా ప్రోత్సాహదాయకంగా వుంటుంది. మనస్సుకు అనుకూలత, సహాయం లభిస్తుంది. ఈ వారం ఉత్సాహంతో కొన్ని ప్రయాణాలు సాగుతవి. ఆ ప్రయాణాల ఫలితం చాలా అనుకూలంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో ఈ వారంనుంచి ఎక్కువ మంచి మార్పులు వస్తవి. ఈ సంబంధంలో కొత్త బాధ్యతలు కొన్ని పైన పడడం వల్ల డబ్బు విషయంలో కొంత ఇరుకు, ఏర్పడక తప్పదు. అయినా, అందువల్ల జీవితపు నడకలో చిక్కులు రావు. అధికారులవల్ల ఈ వారం ఎంతో సహాయం జరుగుతుంది. కొత్త స్నేహితులు చాలా మంది ఏర్పడుతారు. పిల్లల వల్ల శాంతి, సంతోషాలు లభిస్తవి. ప్రోత్సాహకరమైన కాలం. 3,4,5 తేదీలలో వృత్తిలో లాభం; శుభం; పుష్టిపుష్టం; గౌరవం.

కుంభం: [ధనిష్ఠ 3, 4, పా, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఇది అసాధ్యమంతమైన కాలంగా కనబడవచ్చు. కాని, యోగదాయకమైన కాలం. ఈ కాలంలో మీరు తలపెట్టిన వ్యాపారం, ఉద్యోగ ప్రయత్నాలు తృప్తికరంగా వస్తవి. మీ రాబడి, గౌరవం పెరుగుతవి. సంఘంలో మీ వర్గంలో మీకు అర్హమైన ప్రధాన్యత ఏర్పడుతుంది. దీనికి తగినట్టు కుటుంబానికి యింకా మీచుట్టు ఎక్కువ రాబడి లాభం సంపాదించి పెట్టిన మంచి మాట దక్కుతుంది. వస్తు వాహనాలు, ఆస్తి మొదలైన వాటిని సంపాదించుతారు. వీటికై విశేషంగా డబ్బు ఖర్చు చేస్తారు. కోర్టు వ్యవహారాల సంబంధంలో ఈ వారం ఎక్కువగా తిరగవలసిన అవసరాలు ఏర్పడవచ్చు. కాని, ఫలితం ఎక్కువగా వుంటుంది. ఇన్ని ఉన్నా మీ సౌఖ్యానుభవాలలో తగినంత అభివృద్ధి కనబడుతుంది. విశ్రాంతి తక్కువ. 29,30 తేదీలలో అస్వస్థత. వివాద వార్తలు, వ్యవహార సంచలనం.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారం కళ్లు మూసుకొని సాహస ప్రయత్నాలలో దిగి, కొద్ది రోజుల తర్వాత, ఏ ఒడ్డుకు చేరింది తెలియక, ఉక్కిరిబిక్కిరి అవుతారేమో అని అనుమానం వేస్తుంది. మీరు శక్తికిమించిన బరువులు పైన పెట్టుకోవద్దు. ఈ సమయంలో యింకా కొంతకాలందాకా కూడా డబ్బు యిరకాటం ప్రతి అడుగునా ఎదురవుతుంది. ఈ సంబంధంలో యితరులను నిందించటం తెలివితక్కువ. ఇతరుల చేతినుంచి రావలసిన డబ్బు సరిగా సమయానికి రాదు. వ్యవహార సందర్భాలలో అధికారులు అనుకూలురుగావున్నా, సమలు అనుకూలంగా సుఖంగా బయటపడటం కష్టం. వ్యాపార, ఉద్యోగాలలో హోదా బాగా పెరుగుతుంది. శుభ, పుణ్య కార్యాలు నెరవేరుతవి. 1,2,3 తేదీలలో సాధు, సజ్జన సహవాసం, ప్రయాణాలు, గౌరవ వృద్ధి.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147/11 డి, బారాజీనగర్, మద్రాసు—14

రూపవాణి

ఫిల్ములు-ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వాటి స్థానం

1956-61 సంవత్సరాలకు ఇండియా ప్రభుత్వం తలపెట్టిన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కార్యక్రమం బహుధా విస్తృతమైనది. సర్వతోముఖమైన అభివృద్ధి సాధనచే అది తలపెట్టింది. 7,100 కోట్ల రూపాయలు ఈ ప్రణాళిక నిర్వహణకు ఖర్చు పెట్టబడుతుంది. జాతీయాదాయంలో నూరింట 25 వంతుల హెచ్చుదల సాధించడానికి, సత్వరంగా దేశంలోని పరిశ్రమలను అభివృద్ధి చెయ్యడం ద్వారా కోటి లేక 1,20,00,000 మందికి జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం తలపెట్టింది.

అయితే ప్రణాళికకు కేటాయించబడిన మొత్తం 7,100 కోట్ల రూపాయలలోను ఫిలిం పరిశ్రమ కోసం ఏమీ కేటాయించబడలేదు. ప్రణాళికను గురించి ప్రచారం చెయ్యడానికి ఏడు కోట్ల రూపాయలు ప్రత్యేకించబడింది.

ఈ ప్రచార ప్రణాళిక కార్యక్రమంలో ఫిల్ములను కూడా ఉపయోగించుకోవాలని సూచించ బడింది.

దీనిని బట్టి ద్వితీయ ప్రణాళిక వరంగా భారతీయ ఫిలిం పరిశ్రమకు ఏదైనా లభించాలంటే అది పరోక్షంగానే లభించవలసి వుంది. ప్రణాళిక వరంగా సర్వతో ముఖమైన అభివృద్ధి సాధించబడడంతో ప్రజల చేతిలో డబ్బు బాగా తిరుగుతుంది. కోనుగోలు శక్తి హెచ్చుతుంది. చలన చిత్రాల రాబడి కూడా పెరుగుతుంది.

అయితే ఫిలిం పరిశ్రమాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఎవరూ కాదనలేరు. బాలల చిత్రాల నిర్మాణనిమిత్తి 25 లక్షల రూపాయలు మంజూరుచేసింది. ఏడు కోట్ల రూపాయల ఖర్చుపై ముడిఫిల్ము ఉత్పత్తికి ఒక ఫ్యాక్టరీని ఏర్పాటు చెయ్యడానికి, ఫిలిం ప్రొడక్షన్ బ్యూరో, ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌ల నంస్థాపనకు కూడా కృషి చేస్తున్నది. స్వయంగా ఫిలిమ్ డివిజన్‌ను నెలకొల్పి, డాక్యుమెంటరీ చిత్రాలను తయారు చేస్తున్నది. పెక్యుర్షిప్రియ ప్రభుత్వాలు విద్యా చిత్రాలను తయారుచేసి మొబైల్ వాన్‌ల ద్వారా గ్రామీణ ప్రజలకు ప్రదర్శించే ఏర్పాట్లు చేసుకునే వున్నవి.

జాతీయ జీవనంలో ఫిల్ములు నిర్వహించదగు బాధ్యత విషయంలో ప్రభుత్వం తక్కువ అంచనా వేసివుండక పోయినప్పటికీ, ప్రణాళిక నిర్వహణలో ఫిల్ములు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించడానికి అందులో తగిన స్థానం యివ్వడం అవసరం.

మన దేశంలో ఎక్కువగా వున్నది గ్రామాలే కనకను గ్రామస్థులలో నూరింట 80 వంతులు నిరక్షరాస్యులు గనుకను, ప్రజాసామాన్యానికి విద్యా విజ్ఞానాలను, ఉత్తేజనాన్ని కలిగించడానికి చలనచిత్రాలు బహుధా ఉపకరించగలవు.

గ్రామీణ నవభారత నిర్మాణమే ద్వితీయ ప్రణాళికలో నొక్కివక్కాణించబడుతూ వుంది. కమ్యూనిటీ ప్రాజెక్టుల్ద్వారా, జాతీయ వికాస కార్యక్రమాలద్వారా విశేషంగా ప్రజాసహకారం సమకూర్చుకుంటూ అభివృద్ధిని సాధించడానికే ప్రభుత్వం తలపెట్టింది.

ప్రాజెక్టుల నిర్వహణనే చలన చిత్రాలుగా తయారుచేసి వాటిని ఆయా ప్రాంతాలలోని గ్రామీణ ప్రజలకు ప్రదర్శించడం ద్వారా ప్రాజెక్టుల నిర్వహణపట్ల ప్రజలలో ఇంకా ఎక్కువ ఉత్సాహం కలిగించవచ్చు.

ఆధునిక వ్యవసాయపద్ధతుల వినియోగం, వ్యవసాయాభివృద్ధి, పశుసోషణ, కుటీర పరిశ్రమలు, పారిశుద్ధ్యం మున్నగువాటిని ఫిల్ముల ద్వారా ప్రజలకు ఉద్బోధించవచ్చు. ప్రాజెక్టులు నిర్వహణలో సహకరించగల స్వచ్ఛంద సేవకులు సమీకరణకు కూడా అవి ఉపయోగపడగలవు.

ఇవిగాక గ్రామీణ ప్రజలకు మామూలు ఫీచర్ చిత్రాలు వినోదం కలిగించగలవు. గ్రామీణ ప్రజలకు ప్రదర్శించ దగ్గ ప్రత్యేక చిత్రాలు, డాక్యుమెంటరీలు చాలినన్ని తయారు కావడమే లేదు.

దేశంలో జనాభా దృష్ట్యా సినిమా థియేటర్ల సంఖ్య చాలా తక్కువగానుంది. పది లక్షల జనాభాకు ఎనిమిది సినీమాల కంటె హెచ్చులేవు. అంటే 561,107 పట్టణాలలోను 1365 పట్టణాలకే సినిమా థియేటర్లున్నాయి. మిగిలిన 5½ లక్షల పట్టణాలకు,గ్రామాలకు, వాటిజనభా 30 కోట్ల మందికి సినీమాలు లేవనే చెప్పవచ్చు.

దేశంలోని ప్రజల అవసరాలకు తగిన చిత్రాలను నిర్మించగల దానికై కొందరికి ప్రత్యేకంగా శిక్షణ యిప్పించాలి. దీనికి ఒక కోటి రూపాయలు ప్రత్యేకించాలి. 5,000 జనాభాగల ప్రతి గ్రామానికి లేదా పట్టణానికి ఒక సినిమా థియేటర్ వుండేటట్లు చెయ్యాలి. అంటే మరి రెండు లేక మూడువేల సినిమాథియేటర్లు నిర్మించబడాలి. మిగిలిన ప్రాంతాలలో టూరింగ్ సినీమాలు ఏర్పాటు చెయ్యాలి. ఈ థియేటర్లు కమ్యూనిటీ ప్రాజెక్టులలో భాగంగా తయారు కావచ్చు. ఇవి కమ్యూనిటీ ప్రాజెక్టు కేంద్రాలుగా కూడా వినియోగించబడవచ్చు.

పాఠశాలలకు, సంస్థలకు ఉచితంగా ప్రాజెక్టరులను ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యబడిన గ్రంథాలయాలద్వారా చిత్రాలను సప్లయిచేస్తూ వుండాలి. దీనికంతటికీ ఆయిదేళ్ళలోను 20 నుంచి 22 కోట్ల రూపాయలు మించకుండానే— అంటే సాలుకు నాలుగు కోట్ల రూపాయల వంతున ఖర్చు పెట్టాలి.

ఫిలిం పరిశ్రమవల్ల ప్రభుత్వానికి సాలీనా 12 కోట్ల రూపాయలు పన్నుల రూపేణా లభిస్తున్నందున ఈ పెట్టుబడి అసమంజసం కానేరదు.

ఫిలిం పరిశ్రమ అంత ఎక్కువగా అభివృద్ధి పొందని చైనాలో కూడా ద్వితీయ ప్రణాళికలో ఫిలిం పరిశ్రమకు కొంత మొత్తం కేటాయించబడింది. ఆ దేశంలోనే ముడిఫిల్ము వుత్పత్తికి నిర్ణయించబడిలది. మన దేశంలోని ప్రధాన పరిశ్రమలలోఫిలిం పరిశ్రమ ఒకటి అయినప్పుడు ఇండియామాత్రం చైనా పద్ధతిలోనే ఎందుకు పరిశ్రించరాదు? ('స్కీన్' మంచి)

చిత్రజగతి

శంకర్ ప్రొడక్షన్స్‌వారు 'భూకైలాస్' చిత్రం తయారు చేస్తున్నారు.

* * * *

ఎతల్ ప్రొడక్షన్స్‌వారు శ్రీ పి. ఎస్. ఆర్., చలం, రమణారెడ్డి, శిరీంజని, గిరిజ, ఆనుర్నాథ్, మున్నగువారితో తయారు చేసిన 'పద్దంటే పెళ్లి' అక్టోబర్‌లో విడుదల కాబోతుంది.

* * * *

శ్రీ సి. పుల్లయ్యగారి దర్శకత్వంలో రాజ్యం పిక్చర్స్‌వారి 'కృష్ణ లీలలు' చిత్రం నిర్మించబడుతూ వుంది.

పల్లె పడుచు ప్రదర్శనం తేదీ మార్పు

మద్రాసు, సెప్టెంబర్ 28-కొన్ని అనివార్యకారణాలవల్ల వాణీ మహాల్‌లో రేపు పల్లెపడుచు నాట్యప్రదర్శనం జరగాల్సివుండగా అక్టోబర్ 2 వ తేదీ బుధవారం అదే థియేటర్‌లో ప్రదర్శనం జరుగుతుంది.

సాయంసంధ్య రేడియో

(8 వ పేజీ తరువాయి)

తప్పుల విషయంలో ఏనాడూ లోటు చేయలేదు. కాని పినతల్లిగా—గోపీ విషయంలో—తన బాధ్యత తనెంతవరకు నిర్వహించింది? ఇక్కడకు వచ్చేముందు తనేమని ఆశించింది? ఇప్పుడు తీరాతనేం చేసింది? గోపీ పూర్తిగా మాతృ ప్రేమ నుండి వంచితుడు కావల్సిందేగా! తను చిన్నతనంలో దేనికోసం తపనపడిందో....యిప్పటికీ తపతపలాడుతూనే ఉందో...తమ్ముని విషయంలో—అన్నట్లు...వా డెలా ఉన్నాడో? ఈ విషయం తెలిస్తే వా డెంత దుఃఖిస్తాడో? కన్నీళ్లు తుడిచే కనికరం గల ఒక్క ప్రాణికూడా కరువై ఆ లేత హృదయం ఎంత వ్యథ పడుతుందో?

చాటు చాటుగా నయినా తన తండ్రిమాత్రం ఎంత వేదన చెందదు? భాస్కరం పిచ్చివాడయినా ఆశ్చర్యం లేదు.

ఇక తను ఎందుకు చేస్తున్న దీ పలాయనం? ఎవరికోసం పీకటి కోసల కీ పయనం?

కేవలం సుందరమ్మకు భయపడా?

ఒక వ్యక్తిని ఎదిరించి జయించలేని తన అసమర్థతకు ఇంతమందిని బాధించడం న్యాయమా? అసలు తనను ఇంటినుండి ఇలా తరిమిన నిశ్చయం వెనుక ఎంత పిరికితనం దాగి ఉంది.

ఆవేశపు కుబుసం విడిచిన సంధ్య మనసు శతవిధాల ఆలోచించింది.

తన ఆశయాలకు దూరంగాకుండా, తన ఆదర్శాలకు చేరువకావాలంటే—తను త్యాగం చేయాలి. ఆత్మ సౌఖ్యం త్యజించాలి. లోకం ఎంత నిందించినా మనసులోనే కుళ్లిపోవాలి. బయట పడకూడదు. తనకు సహించలేని వ్యథాకులమే కావచ్చు. బాధకరమే కావచ్చు. అగ్నిగుండంలో కాపురం కావచ్చు. ముళ్ల డొంకల్లో నడక కావచ్చు—అయినా తప్పదు.

తన నిశ్చయాన్ని మనస్సులో పునఃస్మరించుకున్నది.

గడిచిన కొన్ని గంటలకాలం వెనక్కి నడిస్తే బాగుండు ననిపించింది. ఈ సిగ్గుమాలిన విషయం, పిరికితనం రెండో ప్రాణికి తెలియకుండా యిల్లు చేరుకోవాలనుకుంది. వెంటనే లేచింది. ఇంటిముఖ మైంది. పెద్ద పెద్ద అంగలతో ముందుకు సాగింది.

ఎలక్ట్రిక్ దీపాల కాంతులు తప్పుకుంటూ ఈ అర్ధరాత్రి వేళ బజారులో ఒంటరిగా నడవటం ఎవరయినా చూస్తారేమో ననే భయంతో చీర చెంగు తలనిండా మనుకు కప్పుకుంది.

ఎవరో తరుముకు వచ్చినట్లు పరుగులెత్తింది.

ఇంటి వరండాలోకి వచ్చి ఒక్కసారి గట్టిగా ఊపిరి పీల్చి వదలింది. ఒక్క క్షణం అలాగే నిలబడింది. లోపల ఏమీ అలికిడి లేదు. అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్లి తలుపు నెట్టింది. హృదయపూర్వకంగా ఆ తలుపులు ఆప్యాయం పలికినయి. నిశ్శబ్దంగా లోపలికి వెళ్లింది. అంతా తను వెళ్లకముం దెలా ఉందో అలాగే ఉంది.

ఆప్తుని వియోగమైనా అంత్య క్రియలైనా ఏ ఆటంకం లేకుండా జరిగిన వనుకునే వెర్రి తృప్తి వంటి సంతృప్తితో తన పక్కమీద మేనువాల్చి రెండు చేతులెత్తి శూన్యంలోకి జోడించి ఏదో అస్పష్టంగా గొణుక్కుంటూ తెల్లటి దుప్పటిలోని నల్లటి చీకట్లో కలిసి పోయింది సంధ్య.

(సశేషం)

ఎం. ఎల్. ఏ. చిత్రం: మంత్రుల ప్రశంస

మద్రాసులోని అనుపమ ఫిలిం‌స్‌వారు తమ కొత్త చిత్రం ఎం. ఎల్. ఏ హైదరాబాద్‌లో విడుదల చెయ్యబడిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిని తదితర మంత్రులను ఈ నెల 20 వ తేదీని ఆహ్వానించారు.

హోం మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు చిత్రాన్ని చూసి ఈ విధంగా అన్నారు.

"శాసన సభల సభ్యుల బాధ్యతలను, సాధక బాధకాలను చిత్రించిన 'ఎం. ఎల్. ఏ' చిత్రం చూశాను. దర్శకత్వం, నటీనటుల అభినయం, సంగీతం, సంభాషణలు, నృత్యం ఉత్తమంగా ప్రశంసనీయంగావున్నాయి. ఇది దర్శకుని, నటీనటుల తదితరుల ప్రతిభా విశేషాన్ని చాటుతూ వుంది."

శ్రీ తిమ్మారెడ్డిగారు

వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి గారు ఇలా అన్నారు:

"అనుపమవారి ఎం.ఎల్.ఏ. చిత్రంలో నాకు నచ్చిన విషయాలు అందరికీ నచ్చే విషయాలు చాలావున్నాయి.

"దేశాన్ని నేడు ఉడుకెత్తిస్తున్న కొలుదారీ రక్షణ సమస్య, భూగరిష్ఠ పరిమితి నిర్ణయ సమస్య ఈ చిత్రంలో పరిష్కరించబడ్డాయి. ప్రజల మానసిక వికాసానికి, ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడానికి దోహద మిచ్చే ఈ చిత్రం అందరు తప్పక చూడదగిందని ఘంటాపథంగా చెప్పవచ్చు."

ఇతర కార్యభారం కారణంగా ఆరగంట మాత్రమే చూసిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు తాను మరొకసారి ఈ చిత్రాన్ని చూడ గోరుతున్నామని చెప్పినట్టు తెలుస్తున్నది.

ముడి ఫిల్ము పంపిణీ

సలహా సంఘాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27— ముడిఫిల్ము సరఫరాల విషయమై ప్రభుత్వానికి సలహా లిచ్చేందుకై ఒక కేంద్ర కమిటీని, బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాలు మూడింటిలోను మూడు ప్రాంతీయ కమిటీలను ఇండియా ప్రభుత్వం నియమించింది. ఫిల్ము పరిశ్రమ ప్రతినిధులు, ఇండియా ప్రభుత్వ ప్రతినిధులు వుండగల ఈ కమిటీలు ముడిఫిల్ము సరఫరా, పంపిణీల సమస్యలను గురించి ప్రభుత్వానికి సంప్రతిస్తూ వుండగలవు.

విజయవాడ, సెప్టెంబర్ 26—ఆంధ్ర హెడ్‌మాస్టర్ల అసోసియేషన్ వార్షిక సమావేశం అక్టోబర్ 5 వ తేది శనివారంనాడు విజయవాడ గాంధిజీ మునిసిపల్ హైస్కూలు భవనంలో జరుగుతుంది. అసెంబ్లీ సభ్యులు శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారు సభకు అధ్యక్షత వహిస్తారు. విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు సభకు ప్రారంభోత్సవం జరుపుతారు.

రేడియో

(సెప్టెంబర్ 30, సోమవారం)

విజయవాడ: 337.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార వివరాలు; 6-40 (న్యూ. రి); 7-0 (తె. వా). 7-15 టి. ఎస్. చంద్రశేఖరన్ (వే) (హైదరాబాద్ నుండి రిలే); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-30 (రి);

చిన్నకథ

(గత సంచిక తరువాయి)

"ఏం? ఇంకా నిద్రపోతున్నావు?"

కాంతమ్మ కేకు సంధ్యను లేపింది లేచింది కిటికీలోంచి ఎదుట్నున్న సూర్యకిరణాలు వేడిగా తగిలినయ్.

"పోయిన వాళ్లకోసం దిగులుపడి కూర్చుంటే తిరిగి రారుగా"

కాంతమ్మ తనకు తను చెప్పుకుంటూ దిన చర్యలోనికి దిగింది

కుంపటి రాజేసి కాఫీనీళ్లు ఎడేంది

రాత్రి జరిగిందంతా కలలోలాగా ఉంది కళ్ల ముందు కన్పిస్తూనే ఉంది కుంపటి దగ్గిర కూర్చుంటే

కాఫీ పెట్టడంకూడా అయిందికానీ భాస్కరం ఇంకా మేడ దిగి రాలేదు

"గోపీ! మీ మామయ్యను కాఫీకి పిల్చిరా"

"నే పోను"

"మా నాయనకదూ?"

"ఊహూ! నే పోను"

ఇక వాడిని బతిమిలాడి లాభం లేదని తెల్సుకుని వాడికి కాఫీ యిచ్చి, గదిలో కూర్చుని గతించిన విషయాల విషణ్ణాన్ని చప్పరిస్తున్న సుందరయ్యకు కాఫీ యియ్యటానికి పోయింది సంధ్య.

"గోపీ ఇంట్లో ఉన్నాడా?"

"ఆ! ఉన్నాడు కాఫీ త్రాగుతున్నాడు పిలవమంటారా?"

"అహ వద్దు . పిలవటానికి కాదు వాడ ఉనా ."

ఏదో చెప్పబోయి ఆపేశాడు.

"ఉ వాడయినా"

"ఏం లేదు"

వెళ్లన్న సంధ్యను "ఇదిగో ." అని కేక వేశాడు

సంధ్య ఆగింది

"ఏంలేదులే వెళ్ల"

ఏదో చెప్పాలని మనస్సులో వుంది కాని చెప్పలేక పోతున్నాడు. గోపీని వేలు కళ్లలో కాపాడమనా చెప్పబోయింది అదె లయితే ఆయన చెప్పకపోయినా ఫర్వాలేదు అందుకోసం కదు తను జీవిత నాటకరంగ న్నుండి తప్పుకుందా మనుకున్నది కూడా తప్పుకోకుండా ఉన్నది

నరసరి మేడమిదకు పోయింది

భాస్కరం అప్పుడే లేస్తున్నాడు కళ్ల జ్యోతుల్లాగా వున్నాయి మొహం పీక్కు పోయింది

"ఇంకా లేవలేదేమో అని వచ్చాను. కాఫీ చల్లారిపోతున్నాయ్ రండి" అని చెప్పి సంధ్య మెట్లు దిగా వచ్చింది

"సంధ్యా"

సంధ్య ఉలిక్కిపడింది భాస్కరం తనను ఇలా సంబోధించడం ప్రథమం బెజవాడలో ఉన్నప్పుడు "సంధ్యాదెవిగారూ!" అని పిలిచేవాడు అప్పుడు తను కాలేజీ స్టూడెంటు, అతను కాలేజీ లెక్చరరు. ఈ గుంటూరు వచ్చిన తరువాత పేరుపెట్టి ఎప్పుడూ పిల్వలేదు

మెట్లదగ్గరే నిలబడి వెనక్కి తిరిగి చూసింది జ్యోతుల్లాగాఉన్న కళ్లల్లో పసిపిల్లల అమాయకత్వ కైర్మల్యం ద్యోతక మవుతున్నాయ్

"నే నివ్వాళ బెజవాడ వెళ్తున్నాను"

"ఏం?"

"రేపు కాలేజీ తెరుస్తారు మొదటి రోజుకు అక్కడ వుండకపోతే సెలవుల జీతం పోతుందిగా"

"మళ్లీ ఎప్పుడు వస్తారు?"

భాస్కరం మాట్లాడలేదు రావటానికి భయ పడు తున్నాడు చూడబోతే! యింత పిరికివాడే! సుందరమ్మను చూచి ఇంతగా బయపడ్తాడెం?

సంధ్య హృదయంలోని ప్రేమ కట్టలు తెంచుకుంది ఆ 'పసిపిల్లవాడి'ని చూచేసరికి క్షణంలో వయస్సులో ఇరవై సంవత్సరాలు పెరిగిందామె

"అప్పుడప్పుడు వచ్చిపోతుండు లర్నంలేని ఎయిం పెట్టుకోనాక."

భాస్కరం మరీ ఎసిరాడుపోయాడు ఒక కొత్త లక్షుంఘాలతో ఆతని గుండె బరువెక్కింది రాధక్కయ్యే యీమె రూపంలో మళ్లీ యీ యింటికి వచ్చిందా అనిపించింది

"ఉ"

"ఉ అంటే కాదు నా మీద ఒట్టేసి ఏం?"

మెట్లు దిగుతుంటే సంధ్య కాళ్ళచ్యం కలిగింది అప్రయత్నంగా నవ్వుకుంది ఆశ్చర్యం అతి అయితే నవ్వు వస్తుంది బాబోయ్!

ఆ నవ్వు ఆమె హృదయాన్ని తెలిక పరచింది అనుకున్నవి ఆచరణలో పెట్టగల్గు తున్నందుకు ఆనందించింది అంతకన్న తనకి కావల్సిం దేముంది?

ఆ నాడే భాస్కరం వెళ్లిపోయాడు

ఇంటింటా పండుగ చేసుకుంటుంటే ఇంటి రయ్య యిల్లు ఆ నాడు పండగన్నమాటే మర్చి పోయినట్లుంది!

తండ్రి పస్తాడోమోనని ఎదురుచూస్తూంటాడు బెజవాడనుంచి ఉత్తరం వచ్చింది పద్మావతికి ఆఫీసరు సెలవీయలేదనీ, పిల్ల చదివేయనందుకు తాను చాలా విచారిస్తున్నానని సుందరయ్యకు ఉత్తరం వ్రాశాడు

తల్లి కోపం నది నరద—నంటిది వ్యాపారంలో లాభం ఎంత వేగంగా, ఎంత ఉధృతంగా వస్తుందో అంత వేగంగా, అంత చప్పగా తగ్గిపో తుంది కాని ఉన్నంత కాలం మాత్రం అత్యున్న తంగా ఉంటుంది

సుందరయ్య పొగాకు వ్యాపారంలో దెబ్బ తిన్నాడు లాభం రాకపోగా బాగా నష్టపోయాడు

ఆ నాడు—పిల్లపోయినవాడు—సంధ్య సు పడామర్శిస్తూ సుందరమ్మ అన్న మాటలు సుందరయ్య కూడా విన్నాడు అప్పుడు వాటిలోని నిజం తెలియలేదు గాని ఇప్పుడు తెలిసివస్తు న్నది ఒక్కో గొడ్డు దొడ్లోకి వచ్చిన వేళ ఎంత నష్టాన్నయినా కల్గిస్తుంది మనుష్యుల విషయం లోనూ అంతే! ఈ రెండోపిల్ల చేసుకున్నప్పటి నుంచీ ఏనూరు కలిసిరావటం లేదు అని చెరుగుతున్న పిల్ల చనిపోయింది ఏది పోనెండ్ల నుంచి పట్టింది బంగారంగా సాగుతున్న పొగాకు వ్యాపా రంలో ఈ సంవత్సరం తీరని నష్టం వచ్చిపడింది ఉక్కు ముక్కలాంటి వారి శరీరం జవజవలాడు తున్న ట్లనిపిస్తున్నది ఆరోగ్యం కూడా చెరిం దేమో!—ఆలోచించికొద్దీ సుందరయ్య మన సులో చీకటి తెరలు ముసిరాయి

"కాఫీ యివిగో"

సంధ్యమీద సుందరయ్యకు ఒక విదమైన అసహ్య భావం కలిగింది ఆమె ముఖం చూచి సమాధానం చెప్పటంకూడా యిష్టంలేకపోయింది

"ఉ" అన్నాడు.

"చల్లారిపోతాయ్ తీసుకోండి"

"నా యిల్లే చల్లారిపోయింది ఇంకా కాఫీ దేముంది"

సాయంసంధ్య

సంధ్య షాక్ తిన్నట్లు నీలయింది ఏమిటి ఈయన ఇట్లా మాట్లాడుతారు?

"తాగుతాలే అవతలికి పో"

కసిరి కొట్టాడు సుందరయ్య అతని మన సులో జనించిన అసహ్యభావం మాటల్లో ప్రతి ఫలించింది.

సంధ్యకు లీలగా అర్థమయింది సుందరయ్య విసుగూ, కోపంకి కారణం మనసు ఆవేదనతో ఘూర్ణిల్లింది

శాంతమ్మవిని వూరుకుంది ఎవరినీ సమర్థించ లేదు ఎవరినీ ఓదార్చలేదు

నిండు రెండు నెలలు ఒయాసిస్సులయినా లేని ఎడారిలో ప్రయాణంలా గడిచినయ్

అప్పుడప్పుడు వచ్చిపోతుందమని చెప్పినా భాస్కరం తిరిగి చూడలేదు

ప్రేమతో పలకరించే నోరు కరవై పోయి సంధ్య సంక్రాంతి సెలవులకు తమ్ముడురామాన్ని రమ్మని ఉత్తరం వ్రాసింది

శ్రీ

కొండముది హనుమంతరావు

రామం, సంధ్య ఒకరి కష్ట సుఖాలు ఒకరు చెప్పుకున్నారు కాదు సంధ్య తన కష్టం చెప్పుకో లేదు సుఖపడుతున్నట్లుగా చెప్పింది

"నే నేం కష్టాలు పడటం లేదు" అన్నాడు రామం

సంధ్య కనుమానం కలిగింది నమ్మలేక పోయింది గిల్టీ కాన్షస్!

"పిన్ని ఏమీ అనటంలేదుగదా?"

"లే దక్కాయ్యా!"

"రామాన్ని ఒప్పేసి చెప్పా"

"నిజం! తల్లిలోడు"

సంధ్య కప్పటికి నమ్మకం కల్గింది సుంద రమ్మలో అచ్చంత క్రౌర్యం, కారస్యం పిన్నిలో లేదు అనని పిన్ని అక్కడ వుండగా బాధించింది గాని, సుందరమ్మలాగా యిక్కడక్కూడా వచ్చి హింసించటం లేదు

"అక్కయ్యోయ్! మరే పిన్నె నువిక్కడికి వచ్చిన తరువాత నన్ను 'అమ్మా' అని పిల్వమంది"

సంధ్య కాశ్చర్యం కలిగింది ఇంత మార్పా పిన్నిలో!

"మరి నువ్వు పిలుస్తున్నావా?"

"పిలవకూడదా? తప్పా?"

రామం ముఖం క్షణంలో మారిపోయింది 'తప్పే చేశానేమో' నని భయపడుతూ

"తప్పెందు కవుతుంది పిల్వాలి"

తక్షణమే మొహం విప్పారింది

"పిలవమనగానే పిల్చాను ముద్దుపెట్టుకొని మిఠాయి పెట్టింది ఆ రాత్రికి సినిమాకి కూడా తీసికెళ్లింది ఏం సినిమా అంటే అది?ఏమిటబ్బా!"

రామం ఆ సినిమాను జ్ఞప్తికి తెచ్చుకోవటానికి ప్రయత్నిస్తున్నాడు

సంధ్యకు అనురాధ 'అమ్మ' అంటూ మొదటి సారి ఒళ్లోకి రావటం, తను తొడమీద కూర్చో పెట్టుకొని బిస్కట్లు తిన్పించటం మొదలయిన విషయాలన్నీ సినిమాలాగా కన్పించింది పిన్ని మాత్రం ఆడది కాదూ? ఆమె హృదయంలో మాత్రం మాతృప్రేమ ఉండదూ? తను అనా రాధ నెలా చూసుకున్నదో, ఇప్పుడు తనివతలకి వచ్చిన తర్వాత రామాన్ని ఆమె అలా చూస్తున్నది

ఆమె హృదయం మాతృత్వం కొసం ఆరాట పడింది

రామాన్ని అక్కడే వుంచి దక్షిణపు గదిలోనికి పోయింది

గోపీ మంచంమీద ఏదో ఫొటో చూస్తూ వెల్లికిలా పడుకుని వున్నాడు సంధ్యను చూచి ఆ ఫొటో ఏమిటో కన్పించకుండా మూసేసి పక్కకి పత్తిగిలి గోడకేసి ముఖం తిప్పుకుని పడు కున్నాడు

సంధ్య మంచంమీద కూర్చుని "బాబూ! గోపీ!" అని పిలిచింది మెల్లగా, మెత్తగా.

ఊహూ! గోపీ పలకలేదు

"ఇదుగో! గోపీ యిటు చూడు మానాయన కదూ! నేను మీ అమ్మను కదూ? మాట్లాడవేం బాబూ?"

భుజాలు ఎట్టుకొని తనవైపునకు తిప్పు మన్నది

"చస్తాంచాదు మాఅమ్మని, ఇదిగో మాఅమ్మ" అంటూ తన చేతిలోని ఫొటో చూపించాడు

రాధమ్మా, సుందరయ్యా పెళ్లినాడుతీయించు కున్న ఫొటో

సంధ్య హృదయంలోని ఆరాటం, మనసు లోని ఆవేదన ఆ ఏసి హృదయాని కేం లక్ష్యమవు తుంది? ఆ గోపీ మాటలు గొడ్డళ్లయి ఆమె గుండెల్ని ఛిన్నాభిన్నం చేసినయ్ పగిలిన గుండెల్ని లతుక్కుంటూ ఆమె అన్నది

"పానీ, మీ అమ్మను కాను పిన్నినిగా! 'పిన్నీ' అని పిలువు బాబూ!"

"ఊహూ!" అంటూ పరుగుతీశాడు గోపీ

సంధ్య పరుగెత్తుతున్న గోపిని చూస్తూ అసహాయంగా కూర్చుండిపోయింది తమ నెంత బాధిస్తున్నా నోటారా 'పిన్నీ' అని పిల్వేవాళ్లే తనూ, తమ్ముడూనూ! ఇప్పుడు తమ్ముడు 'అమ్మా!' అని కూడా అలవాటు చేసుకున్నాడు 'అమ్మ'గా ప్రేమిస్తున్నాడు పిన్నికున్నపాటి అదృష్టమయినా తనకు లేకపోయింది 'అమ్మా' అని పిల్వలేకపోతే మానె, 'పిన్నీ' అనయినా పిల్వడేం? వాడి కళ్లకి తనంత రాక్షసిగా కన్పడుతున్నదా? వాడి మనస్సుకి తన మాట అంత చేదు విషంగా ఉందా?

'అమ్మా!' అని పిల్వే పిల్ల వెళ్తి కెళ్లి, ఉన్న వాడు 'పిన్నీ' అనయినా పిలవటానికి యిష్ట పడకుండా చేశావేమిరా భగవంతుడా! .

"అక్కయ్యా! ఏడుస్తున్నావేం?"

రామం వచ్చింది ఎరుగదు సంధ్య. కళ్ల తుడుచుకుంది "లేదే బాబూ!" అంటూ రామాన్ని ఒళ్లోకి తీసుకుంది ఆమెకు కొంచెం ఓదార్పు కలిగింది

సంక్రాంతి ఎండుగ ఇంకా అయిదురోజులు ఉందనగా భాస్కరం వచ్చాడు

"నువ్వు పట్టుచేసుకున్నానాయిను లేకపోతే అక్కడే ఉందామనుకున్నాను" అన్నాడు భాస్కరం

"నా మాటమీద గౌరవం ఉంటే ఇన్నాళ్లకా వచ్చేది? మూడు నెలయింది నువ్వు వెళ్లి" భాస్కరం మాట్లాడలేదు

"పానీలే ఇప్పటికయినా వచ్చావు!"

ఎండుగ ఇంక నాలుగు రోజుల్లోకి వచ్చింది గోపీ ఎండుగికి గుడ్డలు కుట్టించమని నిల్లి బాస్కరాన్ని నాల్గు రోజుల్నించి వేధించుకు తింటు న్నాడు

రాక రాక వచ్చాడు కాబట్టి రామానికి కడా గోపీలోపాటే కుట్టిస్తే బాగుంటుంది భాస్క రాన్ని కూడా కుట్టించుకోమని చెప్పాలి అతను దసరాకికూడా కుట్టించలేదు పది రోజు లయింది ఎల్లెకు పోయి ఈయన యింతవరకు తిరిగి రాలేదు ఇప్పుడు వస్తారో ఏమిటో! బహుశా భోగినాటికి వస్తారేమో అప్పుడు కుట్టించా లంటే సైజీ ఉండదు ఏరా పండగకు పాత బట్టలే గలవపుతుంది—ఇన్ని విధాల ఆలోచించి సంధ్య ఇంపెట్టెలోంచి ఒక వంద రూపాయలు తీసి భాస్కరానికిచ్చి తను కుట్టించుకొని, పిల్ల లిద్దరికి కుట్టించమంది

"తొందరేమొచ్చింది బాపను రానిప్పుడు పోయాడ్?"

"ఏం మీ బాప చెప్తేగాని కుట్టించుకో కూడదా? లేకపోతే నే నీయకూడదా?"

భాస్కరం మరి మాట్లాడలేక పోయాడు

భోగిండుగనాడు సుందరయ్య పల్లెనుంచి తిరిగి వచ్చాడు సాయంత్రం ఆయన తీరికగా కూర్చుని చుట్ట కాల్చుకుంటున్నప్పుడు సంధ్య భయపడుతూ, భయపడుతూ అక్కడికి పోయింది

"పంటలు బాగున్నాయా?"

"ఊ!"

"మగతాలు వమూలయ్యాయా?"

"ఉ"

ఈ సంవత్సరం వచ్చిన కృష్ణ వరదలకు చేలన్నీ మునిగిపోయిన వన్నారు ఒడీగాక కొత్తగా అమలులోకి వచ్చిన కౌటుదారీ చట్టాల అండ చూచుకొని కౌలుదార్లు మగతాలు సరిగా చెల్లించే టట్లుగా లేరని చెప్పుకున్నారు ఈ రెండు విషయాలు తెల్సుకున్నప్పటినుండీ సంధ్య మనస్సులో భయపడుతూనే వున్నది మగతాలు పూర్తిగా వసూలు కావేమో, కాకపోతే దాని కంతకూ కారణం తనేనంటారేమోనని అలా కానందుకు సంధ్య మనస్సులో భగవంతుడిని నమస్కరించుకొన్నది

"భాస్కరానికి ఒక వందరూపాయలిచ్చి తను బట్టలు కుట్టించుకొని, గోపీకి, రామానికి కూడా కుట్టించమని చెప్పాను"

సుందరయ్య నోట్లోనుంచి చుట్టలీసి, తుప్పుక్కున ఉమ్మేసి అన్నాడు

"ఏమిటి"

సంధ్యకు సుందరయ్య కఠినం కొత్తగా నిన్పించింది

"దసరా పండుగికి అతనికి బట్టలు కుట్టిం చడం మీ కలవాటాయెను పండుగకి కుట్టించు కోవటానికి వీలులేకపోయిందిగదా అని ఈ పండుగ కయినా కుట్టించుకోమని ఒక వందరూపాయ లిచ్చాను గోపీకి, రామానికి కూడా"

"వందకాకపోతే వెయ్యి యియ్యలేకపోయావా? నీ సొమ్మేం పోయింది! ఎద్దు పుండు కాకికి నొప్పా? అటు వ్యాపారం దెబ్బతింది ఇటు పంటల్లో నష్టమూ వచ్చింది రూపల్చిందాంట్లో నాల్గో వంతు కూడా రాలేదు ధాన్యం తూకం చెవులు చేతుల్లో ఉన్నయ్కదా అని ఎంతవస్తే అంత వంచటమేనా?

సంధ్య సుందరయ్య ప్రవర్తనలోని యిటీవల మార్పుకు భయపడ్తూ వస్తూన్నది కాని, భాస్క రానికి, గోపీకి బట్టలు కుట్టించడానికి లభ్యంతర మేమీ చెప్పడనుకున్నది కాని .

ఆమె భయంతో వణికిపోయింది అవమాన భారంతో క్రుంగిపోయింది చుట్టూచూసింది భాస్కరం ఎక్కడయిన దగ్గరలో వున్నాడేమోనని ఈ మాటలు వింటే అతని మనసు బాధపడు తుంది విరిగిపోయినా విరిగిపోవచ్చు అతను దగ్గ రలో కన్పించలేదు

ధనమనేది సంబంధ బాంధవ్యాలను ఎంత త్వరగా తెంపుతుందో, సహృదయుల నెలా నశింప జేస్తుందో సంధ్య కిప్పుడిప్పుడే అర్థమవుతున్నది

"ఈ సంవత్సరం అంతటా దరిద్రం చుట్టుకుంది శని పట్టింది యింటికి ఏ ఘడి యున అడుగుపెట్టావోకాని"

సంధ్య వంటిని శూలాలలతో పొడిచినట్లు యింది కాళ్లకింద భూమి తొలుచుకు పోతున్న ట్లనిపించింది

ఎట్లాగో పండుగ వెళ్లబుచ్చింది

కనుమ పండుగ వెళ్లిన మరునటి రోజు భాస్కరంతోపాటే రామాన్నికూడా బెజవాడ పంపించింది

తీరిక చిక్కినప్పుడల్లా జీవితాన్ని సింహావలోకనం చేసుకోవటం అలవాటయిపోయింది సంధ్యకు సుందరమ్మ నోటికి భయపడి ఏలాయిను చిత్త గించినా తను యింటికి తిరిగివచ్చింది ఎందుకు? నీరందరికీ తన చేతనైన సహాయం చేద్దామనేగా? కాని ఏ మయింది?

ప్రాణంతో సమానంగా చూస్తూ, పువ్వుల్లో పెట్టి పూజిస్తున్నాయన ఎరమ కఠినమరుగా మారిపోయారేమిటి? తమ పాలిటి దేవతగా పరిగణిస్తున్నాయన ఇంటికి శనై పట్టిందనీ, దురదృష్టాన్ని మూటకట్టుకు వచ్చి అన్నివిధాలా నష్టం కలిగిస్తున్నదనీ అంటా రేమిటి? శ్రీరాముని పాదస్పర్శ రాతిని నాలిగా మార్చింటట! తన సాన్నిధ్యం నసనీతాన్ని ఎయితం నాలరాయిగా మార్చిందేం?

తను చేసిన త్యాగమూ, తన మంచి బూడి దలో పోసిన పన్నీరులా ఎందుకు ఎసికిరాకుండా పోయినవేం? మంచికీ, త్యాగానికీ స్థానంలేదా ఈ లోకంలో!

"ఏమ్మా! సంధ్యా! బాగున్నావా?"

సుందరమ్మ ఈ సంధ్య ఇక్కడ లేదు ఎప్పుడు వచ్చిందో ఏమిటో మళ్లీ వచ్చింది కుడ కన్నదిరింది సంధ్యకు

"ఆ! బాగానే వున్నాను మీ దయవల్ల"

"భాస్కరం వెళ్లాడా!"

"ఎవరన్నారు? మేమేమీ అనుకోవటంలేదే?"

"అవున్లే! అనవరముంటేగా అనుకోనాల్సింది'

సంధ్యవన్నని, పిరికి వాళ్ళని లోకం కాకిలాగా పొడుస్తుందని ఆమె ఎప్పేముందు తెలుసుకున్న సంధ్యలో ప్రతికార నాంధ ప్రవహించి ఎక్కడి నుండి వచ్చిందో ధైర్యం మరి సంధ్యకే ఆశ్చర్యం వేసింది లజ్జపడకుండా, తాపీగా ఎరిగా సుందరమ్మ అనే విధంగా అన్నది

"మీరు ఈ వూరు వస్తే మాయింటికి రాకుండా పోరు మా వారితో మీకు చెప్పకూడని సంబంధం వున్నట్లుంది!"

సుందరమ్మ ముఖం తేగురించింది. కళ్లు నిప్పులు కక్కినాయ్, మాటల్లో రాళ్లుదొర్లినాయ్

"ఏమన్నావూ?"

సంధ్య మనసు ఎదురు తిరిగింది తిరిగి ఆ మాట అంటానికి నోరు రాలేదు. అంతమాట అన్నందుకే ఆమె అంతరాత్మ కుమిలిపోతున్నది ఏదో చేయరాని నేరం చేసినట్లు బాధపడుతున్నది

పండు ముత్తయిదువని పట్టుకొని ఎంత మాట అన్నది?!

ఆమెలో చెడు వుండవచ్చు ఆమె నోరు మంచిది కాకపోవచ్చు ఆ మాత్రానికే ఆమెకు లేని పోని రంకులు కట్టడం ఎంత అన్యాయం? ఎంత అసహ్యకర విషయం?

సుందరమ్మ ఎప్పుడు వెళ్లిందో కూడా గమ నించని సంధ్య ఆలోచనా ప్రవాహంలోకి జారి పోయింది

ఏమిటీ సుందరమ్మ మనస్తత్వం?

ఎందుకు తనిలా అకారణంగా హింసిస్తుంది? తనేననా? అందరినీనా?

ఇట్లా తను ఒడ్డున కూర్చుని యితరుల జీవిత సరోవరాలలో రాళ్లు విసిరినందువల్ల ఆమెకు కలిగే లాభమేమిటి? ఇతరుల కాపురాల పూరి కొంపలమీద నిప్పు రవ్వలు వేసినందువల్ల ఆమెకు కలిగే ఆనందమేమిటి?

ఈ లాభంలేని వ్యాపారమూ, ఆనందంలేని వినోదమూ ఎందుకుగానూ?

అసలు ఆ బ్రహ్మదేవుడు యిట్లాంటి వింత జీవాలను ఎందుకు సృష్టిస్తాడు ఇట్లాంటి వింత పాత్రలవల్ల అతని సృష్టి రచనకు మాత్రం ఏం శోభ కల్గుతుంది?

పొగలాగా ఆమెను ప్రశ్నలే చుట్టుముట్టి నయ్ గాని సమాధానం అంతు చిక్కలేదు

ఐదు వదలినట్లున్నారు గోపీ వచ్చాడు

"వాడికి అన్నం పెట్టవే"

అత్తయ్య చెప్పాలి తనకు, వాడు ఎచ్చి తనని అడగకూడదూ?—'పిన్నీ' అన్నం పెట్టమని నోరు అగిపోతుందా చిన్నపిల్లవాడికెందుకో అంత ఎట్టింపూ నిర్హేతుక వైరం?

ఆమె తీరని కోరికతో ఆక్రోశించింది కసి తీర్చుకో దలుచుకుంది

అన్నం నీళ్లలో ముంచి తీసి కంచంలో పెట్టింది కూరలో ఇంకా కొంచెం ఖారం చల్లి వడ్డించింది

మెత్తబడిన అన్నం చూచేసరికి గోపీ గుండె నీరయింది కూర కల్పుకుని నోట్లో పెట్టుకు న్నాడు. కళ్లవెంట బొటబొటా నీరు కారింది ముక్కూ నోరూ ఏకమయినయ్

కనీదీరా గోపీ కష్టపడటం చూడ్డామను కున్న సంధ్య కళ్లు చెమ్మగిల్లినయ్ తెచ్చుకున్న ధైర్యం నక్కకాలు కింద తాబేలులా జారిపో యింది

"మా నాయనే భారంగా వుందా? నా చేతుల పడిపోనూ?" అంటూ ఆ కంచం తీసి ఇంకో కంచం పెట్టి, మంచి అన్నమూ, మంచి కూరా వడ్డించింది

గోపీ ఒక్కొక్క ముద్దే తింటూంటే తన కడుపే నిండుతున్నట్లుగా వుంది

ఎంగిలెత్తి, కంచం తీసుకుని బావిదగ్గర కెళ్లింది, బయట నీళ్లు ఒక్క చుక్కలేవు బావిలో చేం వేసింది

తను చేద్దామనుకున్నదేమిటి? చేసి దేవి టి?

సుందరమ్మ వూహించింది చూసి హర్షిద్దా మనుకుంది గోపీని బాధించి ఆనందిద్దా మను కుంది — కాని తను అంత అసమర్థురాలై పోయిందే ?

తన అసమర్థతను గ్రహించుకున్న సంధ్యకు తనమీద తనకే అసహ్యం కలిగింది ఆ అసహ్యా హద్దులు దాటిపోవడంతో ప్రతీకార వాంఛగా మారింది

ఆలోచనలలో పడిన సంధ్య బావిలో వేసిన చేదను లాగటం మర్చిపోయింది సుందరయ్య కాళ్లు కడుక్కునేందుకు బావిదగ్గరకు వచ్చాడు

"ఏం? ఏరీ అంత సుకుమారివి అయిపో తున్నావు? చేద లాగే బలం కూడా లేకపోయిన ట్లుంది పాపం చేతుల్లో"

వ్యంగ్యంతో కూడిన విసుర్లు అది సంధ్య హృదయానికి సూటిగా వచ్చి తగిలింది

"సుకుమారినీ రాకుమారినీ అంటే అన్ని సుఖాలు వదులుకని ఇన్ని కష్టాల ఎడేదాన్నికాదు. అంత ఇంటి కోడల్నయేదాన్ని కూడా కాదేమో!"

ఆ చేద గబగబా పైకి లాగింది

సుందరయ్య ముఖం పాలిపోయింది సంధ్య కాళ్లు తేలిపోయినయ్ ఆమె ఇంక అక్కడ నిలబడ లేక ఆ కంచం అందుకుని గబగబా యింట్లోకి వచ్చింది

సాయంత్రానికి ఒక నిర్ణయానికి వచ్చేసింది సంధ్య

సుందరమ్మలాగ తను లేనిపోని ఆస్తుల సంబం ధాలు కల్గించలేదు గోపీలాగ నిర్దయగా ప్రేమక దూరంగా వుండలేదు "నా కష్టనష్టాలకి కారణం నువ్వే" అని ఆయన అన్నట్లుగా తను అని బాధ పడకుండా ఉండలేదు!

తన జీవితంలో ప్రతిక్షణం వెన్నెల రెండులు నిరియింపుకోవాలనీ, అందరూ నా అస్తిత్వ వాకిలి ప్రవహించేటుకోవాలనీ ఎంత తపించింది కాని తన కర్మం! తన బ్రతుకంతా చీకటి తెలియా ఎప్పుడు వెలుగే అయినయ్

నూరు నిలోని వేడిమి గ్రహించి, లోకానికి వల్లదనం ప్రసాదించే చంద్రుని మాదిరిగానే ఎన్ని కష్టాలకు లోబడి అయినా కొంచెం కయినా సౌఖ్యం కలిగిద్దా మనుకుంది కాని తన బ్రతుకంతా వీడనిగ్రహాలో అయి పోయింది

ఆ మార్గాన గమ్యం చేరలేని తను తనని కష్ట పెట్టిన వాళ్ళని కష్టపెట్టయినా తను సుఖిద్దా మనుకుంది. కాని ఆ మార్గానా అపజయమే!

ఆనందమూ సుఖమూ లనేసి ఒక జీవితంలో ఎంత చూపుల వంటివి

'పిన్ని' అని పిలవని వాడికి తనెందుకు? ఇంటికి శనిలాగా దాపరించారనే ఆయనకు తన చేయి అవసరమేముంది? రామా, కృష్ణా' అంటూ బ్రతుకు తాన్న అత్తగారికి తన చేసే సహాయ మేముంది గనుక?

అన్నివిధాలా రంగు వాటకానికి భరితవాక్య పంకటం సమంజసంగా ఉంది

సుందరమ్మ అనుకున్నట్లుగా లోకం కూడా అంటున్నదా? అవసరం లేక భాస్కరం పెళ్లి చేసుకోవటంలేదా! ఇల లోకం అంటే భాస్కరానికి పెళ్లి అవటం కిల్లు తనున్నాళ్లూ?

తను పిచ్చిభ్రమలో పడి తిరిగి వచ్చింది ఆ నాడు ఏ విధంగా ఎవరికీ ఉపయోగించలేదు తను కొందరికి నష్టంగానూ, కొందరికి అయి ష్టంగానూ, వారి కొందరికి కష్ట కాకురాలు గానూ ఉన్నప్పుడు తను ఉండి చేసేదేమిటి?

ఆలోచించి ఆలోచించి చివరికి ఒక నిర్ణయా నికి వచ్చింది

సుందరయ్య దక్షిణపు గదిలో పడుకుని భగవద్గీత చదువుకుంటున్నాడు కాంతమ్మ శని వారమని ఆంజనేయస్వామి గుడికి పోయింది. గోపీ ఆడుకోవటానికి ఎక్కడికో వెళ్లాడు

గోడ గడియారం ఆరు గంటలు కొట్టింది

సంధ్య భగవంతుడు చూపిన సమయ మిదే నమనుకున్నది పడకగదిలోనికి పోయి. ఇనుప్పెట్టె తాళంచెవులు తలగడక్రింద పెట్టి సుందరయ్య ఫోటోకి నమస్కరించి ఇల్లు విడిచి రోడ్డుమీదికి వచ్చింది

మోహం కనబడకుండా బాగా ముసుకు కప్పు కుంది గబగబా నడిచి వూరి బయటికి వచ్చింది

సాయం సంధ్య కాంతులు క్రమంగా వల్బబడు తున్నాయ్

కాంతమ్మ దేవాలయంనుంచి తిరిగి వచ్చి పెరట్లోకి వెళ్లింది బీర పాదుకు అయిదారు నెలల క్రితం సుందరయ్య పెట్టిన క్రొత్త అలంబనం కన్పించలేదు ఏ వైపునట్లు? పాతది మాత్రం డగిపోయి నిల్చిఉంది ఇన్నాళ్ల నుంచీ తను చూడనేలేదు పాదు వేసిన రెండు రోజులలో ఒకటి వాడిపోయింది మిగిలిన ఒకటి గాలలో రెపరెపలాడుతున్నది.

అక్షరాలు కన్పించకపోవటంతో సుందరయ్య చదువుతున్న భగవద్గీత మూసేసి మంచాన మూశాడు

సాయం సంధ్య కూడా కాటుక చీకటిలో కలిసిపోయింది కాబోలు ఇల్లంతా చీకటిగా ఉంది

సమాప్తం

వరంగల్లులో హిందీ రామాయణ పురాణ కాలక్షేపం

వరంగల్లు, సెప్టెంబర్ 24—వరంగల్లు ఆర్యసమాజం ఆధ్వర్యాన శ్రీ దుర్గేశ్వరస్వామి వారి ఆలయంలో గత 5 వ తేదీ నుంచి 24 వ తేదీవరకు సంపూర్ణ రామాయణం (హిందీ) శ్రీమతి త్రిభువదేవిగారిచే చెప్పబడినది

ఈ సందర్భంలో ఒరిగిన సభలో శ్రీయు తులు టి హయగ్రీవాచార్యులు, (ఎం ఎల్ ఎ), చెరుకు కాంతయ్య (పురపాలక సంఘ ధ్యక్షులు), దేవరకొండ చంద్రమౌళిగార్లు రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగించా రు ఈ రామాయణ కథా కాలక్షేపానికి వందలాది స్త్రీ, పురుషులు హాజరైనారు బుర్రా శ్రీహరి గారి ధన్యవాదాలతో కాలక్షేపం పూర్తి అయింది

ఆనందించండి!

మీ యింట్లోని రేడియో ఆనందజగత్తును మీదుండే గదిలోకి తెస్తుంది. మీకు ప్రియమైన స్టేషనును ట్యూను చెయ్యటమూ, హాయిగా విశ్రమించటమూనూ! విద్యుచ్ఛక్తిలేని వోల్ట మీదుండిన, డ్రైబ్యాటరీతో పనిచేసే రేడియో అత్యుత్తమ శ్రవణానందాన్నిచ్చి, చక్కగా వినపడి, ఏ యిబ్బంది యివ్వకుండా సేవ చేస్తుంది.

ఆధారపడతగినది, గొప్పగా పని చేసేది అయిన "ఎవరెడీ" బ్యాటరీలు మీ రేడియోకు అత్యుత్తమమైనవి.

నేషనల్ కార్బనువారిచే తయారైనవి.
నేషనల్ కార్బన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

ఈ ఆనవాలు ఉన్నదా చూడండి

Mettur Mulls Long Cloth

మేట్టూరు మల్లులు & లాంగ్‌క్లాతులు

నిరరమైన, నవనమైన వెలలకు అమ్మబడుతాయి
తయారుచేయువారు
మేట్టూరు ఇండస్ట్రీస్ లిమిటెడ్.
మేట్టూర్ డాం . సేలం జిల్లా
మేనేజింగ్ ఏజెంటులు.
W A బియర్డ్‌సెల్ & కంపెనీ
(ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు.1

ప్రత్యేక ఫలహారాలకు,
భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్సు
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
* ఎయిర్ కండిషన్ గదులు * దివ్యమైన పాకశాలలు * సరసమైన శాల్తీలు
ఫోన్: 84170 లేదా 84173